https://epaper.kalamnigha.in

కలం నిఘా

WWW.KALAMNIGHA.COM.

హైదరాబాద్ : ఆదివారం 17 మార్చి 2024

తెలుగు దినపత్రిక

సంపుటి: 13, సంచిక : 347, పేజీలు : 8, వెల :4/-

Published From: Hyderabad, Karimnagar, Nizambad, Warangal, Vijayawada, Tirupathi, Kurnool, Vishakapatnam

కవిత భర్తకు ఈడీ నోటీసులు

న్యూఢిల్లీ మార్చి 16 (నిఘా న్యూస్) ఎమ్మెల్సీ కవిత భర్త అనిల్కు ఈడీ నోటీసులు జారీ చేసింది. సోమవారం విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొంది. కవిత భర్తతో పాటు ముగ్గురు కవిత వ్యక్తిగత సిబ్బందికి కూడా ఈడీ అధికారులు నోటీసులు అందించారు. ఇప్పటికే నలుగురి ఫోన్లను సీజ్ చేశారు. నిన్న కవిత ఇంట్లో సోదా లు నిర్వహించిన ఈడీ ఆయన వ్యాపార లావాదేవీలపై ఆరా తీసింది. ఈ నేపథ్యంలో తాజాగా నోటీసులు జారీ చేసినట్లు సమాచారం.

పార్లమెంట్‌తో పాటు నాలుగు రాష్ట్రాల ఎన్నికలు

మే 13న ఎపి, తెలంగాణ ఎన్నికలు

అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్

- ఏడు దశల్లో పార్లమెంట్ ఎన్నికలు
- ఏప్రిల్ 19న తొలిదశ ఎన్నికల పోలింగ్
- మే 7న మూడో దశ ఎన్నిలక పోలింగ్
- మే 20న ఐదో దశ ఎన్నికల పోలింగ్
- జూన్ 1న ఏడోదశ ఎన్నికల పోలింగ్
- అదేరోజు ఫలితాల ప్రకటన
- అదేరోజు కంటోన్మెంట్ ఉప ఎన్నిక
- ఏప్రిల్ 26న రెండో దశ ఎన్నికల పోలింగ్
- మే 13న నాలుగో దశ ఎన్నికల పోలింగ్
- మే 25న ఆరోదశ ఎన్నికల పోలింగ్
- జూన్ 4న లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్
- దేశంలో మొత్తం 97 కోట్ల మంది ఓటర్లు

న్యూ ఢిల్లీ మార్చి16(నిఘా న్యూస్) దేశంలో సార్వత్రిక ఎన్నికల నగారా మోగింది. పార్లమెట్ ఎన్నికలతో పాటు నాలుగు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. దేశవ్యాప్తంగా ఏడుదశల్లో పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించబోతున్నారు. ఎన్నికల కోడ్ వెంటనే అమల్లోకి వచ్చింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఒకేరోజు ఎన్నికలు జరుగనున్నాయి. శనివారం న్యూఢల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. లోక్‌సభతోపాటే నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. శనివారం భారత ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్‌లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, జ్ఞానేశ్ కుమార్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఎన్నికల షెడ్యూల్‌ను వెల్లడిరచారు. లోక్‌సభకు మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. తొలిదశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 19న నిర్వహించనున్నారు. రెండో దశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 26న, మూడో దశ ఎన్నిలక పోలింగ్ మే 7న, నాలుగో దశ ఎన్నికల పోలింగ్ మే 13న, ఐదో దశ ఎన్నికల పోలింగ్ మే 20న, ఆరోదశ ఎన్నికల పోలింగ్ మే 25న, ఏడోదశ ఎన్నికల పోలింగ్ జూన్ 1న జరుగ నున్నాయి. జూన్ 4న లోక్‌సభ ఎన్నికలతో పాటే వివిధ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను వెల్లడిరచనున్నారు. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకే దశలో,ఒడిశాకు రెండు దశల్లో ఎన్నికలు జరు గనున్నాయి. అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు లోక్‌సభ తొలి దశ ఎన్నికలతోపాటు ఏప్రిల్ 19న పోలింగ్ జరగనుంది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి కూడా లోక్‌సభ నాలుగో దశ ఎన్నికలతో పాటు మే 13న ఒకే దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఒడిశా రాష్ట్ర అసెంబ్లీకి లోక్‌సభ నాలుగు, ఐదు, ఆరు, ఏడు దశల ఎన్నికలతో పాటు నాలుగు దశల్లో మే 13న, మే 20న, మే 25, జూన్ 1న పోలింగ్ జరుగనుంది. ఇక కేవలం లోక్‌సభ ఎన్నికల పోలింగ్ విషయానికి వస్తే అరుణాచల్ ప్రదేశ్, అండమాన్ నికోబార్ దీవులు, ఆంధ్రప్రదేశ్, చండీఘర్, డామన్ డయ్యూ, ఢల్లీ, గోవా, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, కేరళ, లక్షద్వీప్, లడఖ్, మిజోరం, మేఘలాయ, నాగలాండ్,

మిగతా 2లో..

2లో..

ఈనెల 23 వరకు ఇడి కస్టడీలో కవిత

ప్రతిరోజు ఇంటి నుండి ఆహారం కుటుంబ సభ్యులను కలిసే అవకాశం

కెసిఆర్ తో ప్రవీణ్ కుమార్ భేటీ

బిఎస్పీకి రాజీనామా చేసిన రాష్ట్ర అధ్యక్షుడు కొత్త మార్గంలో పయనించాల్సిన సమయం వచ్చిందని వెల్లడి

హైదరాబాద్ మార్చి 16(నిఘా న్యూస్) తెలంగాణ రాజకీయాల్లో మరో సంచలనం చోటుచే సుకుంది. బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆ పార్టీని వీడారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా వెల్లడిరచారు. కొత్త మార్గంలో ప్రయా ణించాల్సిన సమయం వచ్చిందని, పార్టీని వీడటం తప్ప మరో అవకాశం లేకుండా పోయిందని

మిగతా 2లో..

చంద్రబాబును మేము రమ్మనలేదు

ఎన్‌డిఎ నుంచి ఆయనే వెళ్లిపోయారు
తిరిగి వస్తామంటే కాదన లేదు
పొత్తులపై స్పష్టం చేసిన అమిత్ షా

న్యూ ఢిల్లీ మార్చి16(నిఘా న్యూస్) టీడీపీ, జనసే నలు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమిలో చేరాయి. ఏపీలో త్వరలోనే జరగనున్న పార్ల మెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ,` తెలుగు దేశం `జనసేన చేతులు కలిపి పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే. వచ్చే ఎన్నికల్లో ఈ పార్టీలు సంయుక్తంగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పార్టీ వైఎస్సార్ సీపీపై పోటీ చేయనున్నాయి. అయితే ఆరు సంవత్సరాలకు పైగానే ఎన్డీయే కూటమికి దూరంగా ఉండ డం, ఇప్పుడు ఎన్నికలకు ముందు బీజేపీతో టీడీపీ చేతులు కలిపి ఎన్డీయేలో చేరికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సందేహాలకు ఇప్పటి వరకు టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు మాత్రమే సమాధానం చెబుతూ వచ్చారు. రాష్ట్రంలో అరాచక పాలనను పార దోలేందుకు, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడి పించేందుకు బీజేపీతో చేతులు కలిపామని ఆయన వ్యాఖ్యానిస్తూ వస్తున్నారు. 30 ఏళ్ల వెనక్కి వెళ్లిపోయిన రాష్ట్రం తిరిగి అభివృద్ధి బాటలో నడవాలంటే కేంద్రం సహకారం అవ సరమని అందుకే బీజేపీతో చేతులు కలిపామని చంద్రబాబు చెప్పారు. అంతేకాదు, కేంద్రంతో తమకు ఎలాంటి విభేదాలు లేవన్నారు. అయితే ఈ విషయంపై ఇప్పటి వరకు బీజేపీ నుంచి ఎవరూ స్పందించలేదు. ఇలాంటి సమయంలో అనూహ్యంగా బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబును మేం ఎన్డీయే కూటమి నుంచి వెళ్లిపోవాలని చెప్పలేదు. ఆయనంతట ఆయనే వెళ్లిపోయారు. తిరిగి

మిగతా 2లో..

అభ్యర్థుల జాబితాలో సామాజిక న్యాయం

ఎస్సీ,ఎస్టీ, బిసిలకు జాబితాలో పెద్దపీట
50 శాతం మేరకు అభ్యర్థుల ఎంపికలో మార్పులు
అబ్యర్థుల జాబితా విడుదల సందర్భంగా సిఎం జగన్



ఉన్మాది పాలనకు చరమగీతం

ఎపిలోనూ ఎన్డీఎకే అధికారం
జగన్ పాలనకు
కౌంట్ డౌన్ ప్రారంభం
ఎన్నికల కోడ్ తో
అరాచకాలకు అడ్డుకట్ట
టిడిపి లీగల్ సెల్
సమావేశంలో చంద్రబాబు

విజయవాడ మార్చి16(నిఘా న్యూస్) కేంద్ర ఎన్నికల సంఘం ఏపీలో ఎన్నికల తేదీలను ప్రకటించడంతో ఎపిలో జగన్ పాలనకు కౌంట్ డౌన్ మొదలయ్యిందని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే ఇక అరాచక పాలనకు చరమ గీతం పడినట్లేనని అన్నారు. టీడీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో శనివారం జనరల్ ఎలక్షన్ సమ్మిట్ జరిగింది. ముఖ్య అతిథిగా చంద్రబాబు హాజర య్యారు. వివిధ ప్రాంతాల నుంచి పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ చరిత్రలో నిలిచి పోయేలా దేశంలో ఎన్డీఏ 400కు పైగా సీట్లను గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశా రు. ఇంతకాలం దాడులతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన జగన్ ప్రభుత్వం అరచాకాలకు తెరపడిరద న్నారు. ఎన్నికల సంఘం తేదీల షెడ్యూ ల్ కూడా ఇచ్చిందని వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని సమర్థవంతంగా అడ్డుకోవాలని చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రజలు గెలవాలి,రాష్ట్రం నిలబడాలి అనే స్లోగన్‌తో ముందుకు సాగుతామని తెలిపారు. ఇంకా 57 రోజులు పోలిం గ్‌కు సమయం ఉందన్నారు. చరిత్ర తిరగ

మిగతా 2లో..



మోడీకి మెజారిటీ ఇస్తే దేశంలో మార్పు గ్యారంటీ

పదేళ్లుగా తెలంగాణను దోచుకున్న కెసిఆర్
ఇప్పుడు కాంగ్రెస్ వంతు వచ్చింది
అత్యధిక సీట్లతో బిజెపిని బలపర్చండి
నాగర్ కర్నూలు సభలో ప్రధాని మోడీ

నాగర్ కర్నూల్ మార్చి16(నిఘా న్యూస్) కేంద్రంలో వరుసగా మూడోసారి బిజెపి గెలవాలని తెలంగాణ ప్రజలు కోరుకుం టున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎన్నికల నోటి ఫికేషన్‌కు ముందే బిజెపి గెలుపు ఖాయమైందని అన్నారు. దేశంలో మరోమారు మోడీని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. నాగర్‌కర్నూల్ లో జరిగిన బీజేపీ విజయ సంకల్ప బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. నాగర్‌కర్నూల్ లో నిర్వహించిన పార్టీ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. భారాస పట్ల ప్రజలు తమ కోపాన్ని అసెంబ్లీ ఎన్నికల్లో చూపారని చెప్పారు. పదేళ్లుగా తెలంగాణ ప్రజల కలలను భారాస, కాంగ్రెస్ చిదిమేశాయ న్నారు. ఇన్నేళ్లు భారాస అవినీతికి పాల్పడితే ఇప్పుడు తమ వంతు వచ్చిందని కాంగ్రెస్`

మిగతా 2లో..

వైసిపి అభ్యర్థుల జాబితా

పెండింగ్ లో అనకాపల్లి ఎంపి స్థానం
ఇడుపులపాయ వేదికగా జగన్ విడుదల

కడప మార్చి16(నిఘా న్యూస్) వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. ఇడుపులపాయలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమాధికి శనివారం సీఎం జగన్ నివాళులర్పించారు. అనంతరం ఆయన సమక్షంలో లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులను ప్రక టించారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు అభ్యర్థుల పేర్లను చదివి వినిపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 శాతం సీట్లు కేటాయించినట్లు

మిగతా 2లో..

వైఎస్ చివరి కోరిక రాహుల్ గాంధీని ప్రధాని చేయడం

కాంగ్రెస్ ను గెలిపించి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కోరికను నెరవేర్చాలి
ఆడదానిని బలోపేతం చేయడమే ప్రధాని లక్ష్యం
విశాఖ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
బిజెపి తొత్తులుగా మారిన వైసిపి టిడిపి : షర్మిల

విశాఖపట్నం మార్చ్ 15 (నిఘా న్యూస్) సీఎం జగన్ అన్నా గంగవరం పోర్టును మోడీ నుండి అదానీ పాలు చేశారని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. శనివారం విశాఖలో జరిగిన 'సేవ్ విశాఖ-సేవ్ స్టీల్ ప్లాంట్'

మిగతా 2లో..

కవిత అరెస్టు కెసిఆర్ మోడీ ఆడుతున్న నాటకం

- సానుభూతితో ఓట్లు పొందాలని బిఆర్ఎస్
- అవినీతిపరులను శిక్షిస్తున్నమని బిజేపీ
- ఆరు గ్యారెంటీలను అమలు చేసాం
- తమను టచ్ చేస్తే బిఆర్ఎస్‌లో మిగిలేది ముగ్గురే
- వందరోజుల పాలనపై సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ మార్చి16(నిఘా న్యూస్) మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి' అనే నినా దంతో ప్రజల వద్దకు వెళ్లా మని, ప్రస్తుతం తాము ప్రజ ల్లోనే ఉన్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రానున్న పార్ల మెంట్ ఎన్నికలు తమ వంద రోజుల పాలనకు రెఫరెండం అన్నారు. అలాగే కవిత విషయంలో మోడీ, కెసిఆర్ గ్రామాలు ఆడి రక్తి కట్టిస్తు న్నారని విమర్శించారు. తమ ప్రభుత్వాన్ని టచ్ చేస్తే బిఆర్ఎస్‌లో మిగిలేది ము గ్గురే అని కూడా హెచ్చరిం చారు. ప్రజాపాలనకు వంద రోజు లు పూర్తికానున్న నేపథ్యం లో మంత్రుల తో కలిసి సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడారు. గత పదేళ్ల పాలనలో వంద సంవత్సరాలకు సరిపడా కేసీఆర్ ప్రభుత్వం విధ్వం సం చేసింది. రాష్ట్రాన్ని పూర్తిగా అప్పు ల ఊబిలోకి దింపిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. గతంలో సీఎం దర్శనమే భాగ్యం అన్నట్లు ఉండేది. మా వంద రోజుల

మిగతా 2లో..

అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్

మొదటిపేజీ తరువాయి..
పుదుచ్చేరి, సిక్కిం, తమిళనాడు, పంజాబ్, తెలంగాణ, ఉత్తరాఖండ్లలో సింగిల్ ఫేజ్‌లో పోలింగ్ నిర్వహించనున్నారు. అదేవిధంగా కర్ణాటక, రాజస్థాన్, త్రిపుర, మణిపూర్‌లలో రెండు దశల్లో ఛత్తీస్‌గఢ్, అసోం రాష్ట్రాల్లో మూడు దశల్లో ఒడిశా, మధ్యప్రదేశ్, జార్ఖండ్‌లలో ఐదు దశల్లో మహారాష్ట్ర, జమ్ముకశ్మీర్‌ల లో ఆరు దశల్లో, ఉత్తరప్రదేశ్, బీహార్, వెస్ట్ బెంగాల్లో ఏడు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. సార్వత్రిక ఎన్నికలతో పాటే తెలంగాణ సహా వివిధ రాష్ట్రాలలో మొత్తం 26 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు సీఈసీ రాజీవ్‌కుమార్ చెప్పారు. తెలంగాణలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదం లో మరణించడంతో అసెంబ్లీ స్థానం ఖాళీ అయ్యింది. మొత్తం 543 లోక్‌సభ స్థానాల్లో 412 జనరల్ స్థానాలు కాగా, 84 ఎస్సీ రిజర్వ్‌డ్, 47 ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాలు ఉన్నాయని ఆయన చెప్పారు.కాగా, ఈ సాధారణ ఎన్నికల్లో మొత్తం 97 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోబోతున్నారని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ చెప్పారు. అందులో కోటీ 82 లక్షల మంది కొత్త ఓటర్లు ఉన్నారని అన్నారు. లోక్‌సభ ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 12 లక్షల పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 55 లక్షల ఈవీఎంలను సిద్ధం చేసినట్లు వెల్లడిరచారు. ఎన్నికల విధుల్లో మొత్తం 1.5 కోట్ల మంది ఉద్యోగులు పాలు పంచుకోనున్నారని చెప్పారు. ఇక పోతే ప్రస్తుతం ఉన్న 17వ లోక్‌సభ కాలపరిమితి వచ్చే జూన్ 16వ తేదీతో ముగియనుంది. దాంతో కేంద్ర ఎన్నికల సం ఘం లోక్‌సభ ఎన్నికలతో పాటు ఏపీ, ఒడిశా అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. దాంతో దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని సీఈసీ స్పష్టం చేశారు. జమ్ము కశ్మీర్‌లో ఇంకా ఎన్నికలు జరగాల్సి ఉందని తెలిపారు. దేశ వ్యాప్తంగా మొత్తం ఏడు దశలలో ఎన్నికలు జరగనుండగా.. ఏపీలో 4వ దశలో అసెంబ్లీకి, లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 18న ఏపీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నామని ఈసీ స్పష్టం చేసింది. అదే రోజు నుంచి నామినేషన్లు స్వీకరించ నున్నారు. ఏప్రిల్ 25వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేసుకునే అవకాశం ఉంటుంది. 26వ తేదీన నామినేషన్ల పరిశీలించ నున్నారు. అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరణకు ఏప్రిల్ 29 వరకు ఛాన్స్ ఇచ్చారు. మే 13న ఎన్నికలు నిర్వహించి, జూన్ 4వ తేదీన ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు. దాదాపు 12 రాష్ట్రాల్లో పురుషుల కన్నా మహిళా ఓటర్ల సంఖ్యే అధికం. దాదాపు కోటిన్నర మంది అధికారులు ఎన్నికల పక్రియలో భాగం కానున్నారు. ఎన్నికల నిర్వహణ కోసం 55 లక్షల ఈవీఎమ్‌లు, 4 లక్షల వాహనాలు సిద్ధం చేస్తామని సీఈసీ రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు. 85 ఏళ్లకు పైబడిన వృద్ధులు, 40 శాతం కన్నా ఎక్కువ వైకల్యం ఉన్నవారికి ఇంటినుంచే ఓటు అవకాశం కల్పించారు. దేశ వ్యాప్తంగా పురుష ఓటర్లు 49.7 కోట్లు ఉండగా, మహిళా ఓటర్లు 47.1 కోట్లు ఉన్నారు. 88.4 లక్షల మంది దివ్యాంగ ఓటర్లు ఉండా, 1.85 కోట్ల మంది తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ప్రతి 1,000 మంది పురుషులకు 948 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. మొత్తం ఓటర్లలో 48 వేల మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు.

ఈనెల 23 వరకు ఇడి కస్టడీలో కవిత

న్యూఢిల్లీ మార్చి 16(నిఘా న్యూస్) ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఎమ్మెల్సీ కవితకు రౌస్ అవెన్యూ కోర్టు ఈడీ కస్టడికి అనుమతించింది. ఈ నెల 23 వరకు కస్టడీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి రోజు కుటుంబ సభ్యులను కలిసేందుకు కవితకు కోర్టు అవకాశం కల్పించింది. ప్రతిరోజు లాయర్లను కలిసేలా వీలు కల్పించింది. అదే సమయంలో ఇంటి నుంచి ఆహారం తెప్పించుకునేందుకు కవితకు అవకాశం ఇచ్చింది. ఈ నెల 23న మధ్యాహ్నం కోర్టులో హాజరు పరుచాలని ఈడీని ఆదేశించింది. ప్రతిరోజు లాయర్లను కలిసేలా వీలు కల్పించింది. అదే సమయంలో ఇంటి నుంచి ఆహారం తెప్పించుకునేందుకు కవితకు అవకాశం ఇచ్చింది. ఈ నెల 23వరకు కస్టడీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. లిక్కర్ స్కాంలో మనీ లాండరింగ్ ఆరోపణలను ఎమ్మెల్సీ కవిత ఎదుర్కొంటున్నారు. దీని మీద చాలా కాలంగా ఈడీ విచారణ జరుపుతూ ఉంది. ఈ కేసులో కవిత కీలకంగా ఉన్నారు. సౌత్ లాబీ పేరుతో లిక్కర్ స్కాంలో కీలకంగా వ్యవహరించారు. ఆప్ పార్టీకి వంద కోట్లు ఇవ్వడంలో కవిత కీలకపాత్ర ధారిగా గుర్తించింది. కవితకు బినామీగా రామచంద్ర పిల్బే ఉన్నారు. అతని ద్వారా కవిత మొత్తం వ్యవహారం నడిపించారు. ఎంపీ మాగుంట ద్వారా రూ. 30 కోట్లను కవిత ఢిల్లీకి చేర్చారని రూ. 30 కోట్లను అభిషేక్ బోయినపల్లి ఢల్లీకి తీసుకెళ్లాడని ఈడీ పేర్కొంది. అప్‌కు 100 కోట్లు ఇవ్వడంతో కవిత కీలక పాత్ర వహించారని ఈడీ పేర్కొంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బిగ్ షాక్ తగిలింది.ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన కవితను రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ హాజరు పరిచింది. కస్టడీ ఇవ్వాలని ఈడీ అధికారులు కోర్టును కోరగా ఏడు రోజుల పాటు కస్టడీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో కవిత ఈ నెల 23 వరకు ఈడీ కస్టడీలోనే ఉండనున్నారు. కనీసం 10 రోజులు కస్టడీకి ఇవ్వాలని ఈడీ అధికారులు కోర్టును కోరారు. అయితే వారం రోజుల కస్టడీకి మాత్రమే జస్టిస్ నాగపాల్ అనుమతించడం జరిగింది. కాగా శుక్రవారం కవిత ఇంటిపై ఐటీ, ఈడీ జాయింట్ సోదాలు నిర్వహించిన అనంతరం కవితను అరెస్ట్ చేసి ఢల్లీకి తరలించిన సంగతి తెలిసిందే. శనివారం ఉదయం వైద్య పరీక్షల నిమిత్తం రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ అధికారులు హాజరు పరిచారు. కస్టడీ ఇవ్వాలని ఈడీ కోరగా పైవిధంగా కోర్టు తీర్పును వెలువరించింది. ఇదిలా ఉంటే, తనపై చర్యలు తీసుకో వద్దన్న కవిత పిటిషన్ సుప్రీంకోర్టులో మంగళవారం విచారణకు రానుంది. దీంతో అత్యున్నత న్యాయస్థానంలో ఎలాంటి తీర్పు వస్తుందనే దానిపైనా సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరోవైపు, ఇప్పటికే పలుమార్లు కవితను విచారించిన ఈడీ అధికారులు. ఈ కస్టడీలో ఏమేం అడగబోతున్నారు. ఎలాంటి సమాచారం రాబడుతారని బీఆర్ఎస్‌లో ఒకింత టెన్షన్ మొదలైంది. కస్టడీ తర్వాత ఏం జరగ బోతోంది. అంటూ బీఆర్ఎస్ నేతలు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం కవిత సోదరుడు కేటీఆర్ ఢిల్లీలోనే ఉన్నారు. న్యాయ నిపుణులతో చర్చించి దీనిపై ఎలా ముందుకెళ్లాలని సమాలోచనలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది.

అభ్యర్థుల జాబితాలో సామాజిక న్యాయం

కడప మార్చి 16(నిఘా న్యూస్) వచ్చే ఎన్నికల్లో అభ్యర్థుల జాబితా చరిత్రలో నిలిచిపోయే ఘట్టం అని వైకాపా అధినేత, సిఎం జగన్ అన్నారు. రాష్ట్రంలో మహిళల కోసం ఎంతో చేశాం. వారికి ఎంతో సామాజిక న్యాయం చేసినా అది కూడా నాకు సంతృప్తిని ఇవ్వడంలేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రానున్న రోజుల్లో మహిళల కోసం మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ స్థాయిలో మార్పులు చేయగలిగిన ధైర్యం ఎవరికీ ఉండకపోవచ్చు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఇంత ధైర్యం ఉందని, ప్రజల మీద ఆ మేరకు నమ్మకం ఉందని కూడా చెప్పడానికి సంతోష పడుతున్నాను అని అన్నారు. ఇడుపులపాయలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల ప్రకటన అనంతరం సీఎం జగన్ మాట్లాడుతూ ఈరోజు విడుదల చేస్తున్న ఈ జాబితాలో 25 పార్లమెంట్ స్థానాలకు, 175 అసెంబ్లీ స్థానాలకు సంబంధించిన పేర్లు ఉన్నాయన్నారు. అంతకుముందు ఇడుపులపాయలో తన తండ్రి వైఎస్ సమాధి వద్ద జగన్ ప్రార్థనలు చేశారు. ఇందులో ఒకే ఒక అనకాపల్లి ఎంపీ స్థానం ఒక్కటి పెండిరగ్ పెట్టాం. మిగతావి లిస్ట్ అనౌన్స్ అయినట్లే. ఎప్పుడూ చూడని విధంగా సామాజిక న్యాయం చేశామని తెలిపారు. చేతల్లో కూడా చేసి చూపించగలిగాం దేవుడి దయతో అని చెప్పడానికి సంతోషపడుతున్నానని జగన్ పేర్కొన్నారు. 50 శాతం కచ్చితంగా నా అని సంబోధిస్తూ ఎస్సీలకు, ఎస్టీలకు, బీసీలకు, మైనార్టీలకు ఖచ్చితంగా అమలయ్యేలా చట్టం చేసిన ప్రభుత్వం మనది అన్నారు. మొత్తం ఈరోజు 200 స్థానాలకు గానూ 100 స్థానాలు అంటే 50 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇచ్చాం అన్నారు. నా అని పిలుచుకుంటూ 50 శాతం సీట్లు ఏకంగా వీరికే ఇవ్వగలగడం ఇది చరిత్రలో, ఆంధ్ర రాష్ట్ర హిస్టరీలో ఎప్పుడూ కనీవినీ ఎరుగని ఘట్టంగా పేర్కొన్నారు. ఏకంగా 59 స్థానాలు బీసీలకే కేటాయింపులు చేశామన్నారు. 175 అసెంబ్లీ స్థానాలకు 48 అసెంబ్లీ స్థానాలు, 25 ఎంపీ స్థానాలకు గానూ 11 స్థానాలుబీసీలకే కేటాయింపులు జరిగింది.మహిళలకు ఇంతకు ముందుకన్నా బెటర్‌గా చేశాం. అయినా ఇది కూడా నాకు సంతృప్తిని కలిగించడం లేదు. వచ్చే ఎన్నికలు వచ్చే సరికి ఇంకా వేగంగా అడుగులు వేయించే కార్యక్రమం చేస్తున్నాం. 2 ఈ కార్యక్రమంలో ధర్మాన ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

ఉన్మాది పాలనకు చరమగీతం

మొదటిపేజీ తరువాయి..
రాయబోతున్నామని సైకోను ఇంటికి పంపించేందుకు ప్రతి ఒక్కరూ పోరాడాలని పిలుపునిచ్చారు. ఇప్పటి నుంచే ఎలక్షన్ కోడ్ అమల్లోకి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సైకో దురాగతాలను ప్రజలకు చెప్పాలని అన్నారు. ధైర్యంగా ఒక అడుగు ముందుకు వేయాలని దుర్మార్గపు పాలనను తరిమి కొట్టాలని అన్నారు. ఏపీలో, దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం స్థాపించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సైకో పాలనను సైకోని ఓడిరచడం ఖాయమన్నారు. కౌంట్ డౌన్ ప్రారంభం అయ్యిందని ఉన్మాదులను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఏపీలో కూడా రికార్డు స్థానాల్లో గెలుస్తామని ఏపీని అభివృద్ధి చేస్తామని అన్నారు. అన్ని వనరులను ఉపయోగించుకుని అభివృద్ధిలో ఆంధ్రాను అగ్రగామిగా మలుస్తామని వివరించారు. రాష్ట్రం హితం కోరి టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు పొత్తుతో వెళ్తున్నాయని అన్నారు. నేడు లీగల్ సమావేశాలు పెట్టుకుని పోరాటం చేసే పరిస్థితి ఉందన్నారు. తన పైనే ఎన్ని కేసులు పెట్టారో కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు. అసలు ఎప్పుడు ఎక్కడ కేసు నమోదు అయ్యిందో తెలియదని చెప్పారు. ఏపీ డీజీపీ రాజేంద్ర నాథ్ రెడ్డిని అడిగి తనపై నమోదైన కేసులు తెలుసుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయ వ్యవస్థ వల్లే నేటికీ న్యాయం బతుకుతుందని అన్నారు. పాలన, రాజకీయ, మీడియా వ్యవస్థలను న్యాయ వ్యవస్థ గాడిలో పెడుతుందని చెప్పారు. తనను అక్రమంగా అరెస్టు చేయడంతో నిద్రలేని రాత్రులు గడిపానని చెప్పారు. న్యాయ వాదులపై కూడా అన్యాయంగా కేసులు పెట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. కోర్టుకు వెళ్లి పరిస్థితిని వివరించి కేసులు కొట్టించుకునేలా చేశారని చంద్రబాబు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్ని దారుణాలు చేశారో చూశాం. అభ్యర్థులను భయపెట్టి విత్ డ్రా చేయించారు. గెలిచిన వారిని కూడా ఓడినట్లు అధికారులతో ప్రకటించారు. ఈ చేతకాని సీఎం జగన్‌రెడ్డి దుర్మార్గపు ఆలోచనలతో రాష్ట్రాన్ని నాశనం చేశారు. ఈ ఉన్మాది నుంచి రాష్ట్రాన్ని కాపాడటానికి న్యాయవాదులు కూడా సంఘటితం కావాలి. మన పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోండి. ప్రజలకు వాస్తవాలు వివరించి రాష్ట్రానికి మేలు చేయడంలో భాగస్వామ్యం కావాలి.

వైసిపి అభ్యర్థుల జాబితా

మొదటిపేజీ తరువాయి..
చెప్పారు.
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు
శ్రీకాకుళం ధర్మాన ప్రసాదరావు, ఆమదాల వలస తమ్మినేని సీతారాం, పాతపట్నం `రెడ్డి శాంతి, నరసన్న పేట ` ధర్మాన క్రిష్ణదాస్, టెక్కలి ` దువ్వాడ శ్రీనివాస్, ఇచ్ఛాపురం `పిరియా విజయ, పలాస ` డా. సీదిరి అప్పల రాజు, రాజాం (ఎస్సీ) `డాక్టర్ తలే రాజేశ్, విజయనగరం `కోలగట్ల వీరభద్రస్వామి, బొబ్బిలి `సంబంగి వెంకట చిన అప్పల నాయుడు, గజపతి నగరం`బొత్స అప్పల నర్సయ్య, చీపురుపల్లి`బొత్స సత్యనారాయణ, నెల్లిమర్ల `బడ్డు కొండ అప్పల నాయుడు, ఎచ్చెర్ల` గొల్లం కిరణ్‌కుమార్, గాజువాక ` గుడివాడ అమర్‌నాథ్, విశాఖ దక్షిణ ` వాసుపల్లి గణేశ్, విశాఖ ఉత్తర ` కేకే రాజు, భీమిలి ` ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ తూర్పు ` ఎంవీవీ సత్యనారాయణ విశాఖ పశ్చిమ `అదారి ఆనంద్, శృంగవరపుకోట ` కడుబండి శ్రీనివాసరావు, పెందుర్తి ` అన్నంరెడ్డి అదీప్‌రాజ్ పాయకరావుపేట (ఎస్సీ) ` కంబాల జోగులు, చోడవరం కరణం ధర్మశ్రీ, నర్సీపట్నం ` పెట్ల ఉమాశంకర్ గణెశిశ్ అనకాపల్లి మలసాల భరత్‌కుమార్, మాడుగుల బూడి ముత్యాల నాయుడు, ఎలమంచిలి ఉప్పలపాటి వెంకట రమణమూర్తి రాజు (కన్నబాబు రాజు), అరకు (ఎస్టీ) ` రేగం మత్స్యలింగం, పాడేరు (ఎస్టీ) ` మత్స్యరస విశ్వేశ్వరరాజు, రంపచోడవరం (ఎస్టీ) ` నాగులపల్లి ధనలక్ష్మి, పార్వతీపురం (ఎస్సీ) అలజంగి జోగారావు, కురుపాం (ఎస్టీ) పాముల పుష్ప శ్రీవాణి, సాలూరు (ఎస్టీ) పీడిక రాజన్నదొర, పాలకొండ (ఎస్టీ) విశ్వాసరాయి కళావతి, ప్రత్తిపాడు వరుపుల సుబ్బారా వు, జగ్గంపేట తోట నరసింహం, తుని దాడిశెట్టి రాజా, పిఠాపురం వంగా గీత కాకినాడ సిటీ ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, కాకినాడ రూరల్ కురసాల కన్నబాబు, పెద్దాపురం దవులూరి దొరబాబు, రాజోలు (ఎస్సీ) గొల్లపల్లి సూర్యారావు, కొత్తపేట చిర్ల జగ్గిరెడ్డి, ముమ్మిడివరం పొన్నాడ వెంకట సతీశ్ కుమార్, రామచంద్రపురం పిల్లి సూర్య ప్రకాశ్, అమలాపురం (ఎస్సీ) `పినిపే విశ్వరూప్, పి.గన్నవరం విప్పర్తి వేణుగోపాల్, మండపేట తోట త్రిమూర్తులు, అనపర్తి డా. సత్య సూర్యనారాయణ రెడ్డి, గోపాలపురం (ఎస్సీ) తానేటి వనిత, రాజానగరం జక్కంపూడి రాజా, నిడదవోలు ` గెడ్డం శ్రీనివాసనాయుడు, రాజమండ్రి సిటీ మార్గాని భరత్‌రామ్, రాజమండ్రి రూరల్ చెల్లుబోయిన వేణుగోపాల్ కృష్ణ, కొవ్వూరు (ఎస్సీ) తలారి వెంకటరావు, నరసాపురం ముదునూరి నాగరాజ వరప్రసాదరాజు, భీమవరం గ్రంథి శ్రీనివాస్. ఆచంట చెరుకువాడ శ్రీరంగనాథ రాజు, తణుకు కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ఉండి ` పీవీఎల్ నరసింహరాజు, తాడేపల్లిగూడెం కొట్టు సత్యనారాయణ, పాలకొల్లు గూడాల శ్రీహరి గోపాలరావు, చింతలపూడి (ఎస్సీ) కంభం విజయరాజు, నూజివీడు మేకా వెంకట ప్రతాప అప్పారావు, దెందులూరు కొఠారు అబ్బయ్య చౌదరి కైకలూరు దూలం నాగేశ్వరరావు, పోలవరం (ఎస్టీ) తెల్లం రాజ్యలక్ష్మి ఏలూరు ఆళ్ల నాని, ఉంగుటూరు , పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) పామర్రు (ఎస్సీ) కైలే అనిల్ కుమార్, అవనిగడ్డ `సింహాద్రి రమేశ్ బాబు, మచిలీపట్నం పేర్ని సాయికృష్ణ మూర్తి (కిట్టు), పెడన ఉప్పాల రమేశ్, గుడివాడ కొడాలి నాని, గన్నవరం వల్లభనేని వంశీ మోహన్, పెనమలూరు జోగి రమేశ్, నందిగామ (ఎస్సీ) మొండితోక జగన్మోహన రావు, తిరువూరు (ఎస్సీ) స్వామిదాస్, విజయవాడ ఈస్ట్ దేవినేని అవినాశ్, విజయవాడ వెస్ట్ `షేక్ అసిఫ్, విజయవాడ సెంట్రల్ వెలంపల్లి శ్రీనివాస్, జగ్గయ్యపేట సామినేని ఉదయభాను, మైలవరం ` సర్నాల తిరుపతి రావు, తాడికొండ (ఎస్సీ) మేకతోటి సుచరిత, ప్రత్తి పాడు (ఎస్సీ) బాలసాని కిరణ్‌కుమార్, తెనాలి అన్నాబత్తుని శివ కుమార్, పొన్నూరు అంబటి మురళి, గుంటూ రు వెస్ట్ విడదల రజని, , మంగళగిరి మురుగుడు లావణ్య, గుంటూరు ఈస్ట్ షేక్ నూర్ ఫాతి మా, పెద్దకూరపాడు నంబూరు శంకర్రావు, వినుకొండ బొల్లా బ్రహ్మయ్యనాయుడు, సత్తెనపల్లి అంబటి రాంబాబు, గురజాల కాసు మహేశ్ రెడ్డి, చిలకలూరిపేట కావటి శివనాగ మనోహర్‌నాయుడు, నరసరావుపేట డా. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాచర్ల పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, రేపల్లె రేవూరి గణెశిశ్, బాపట్ల కోన రఘుపతి, వేమూరు(ఎస్సీ) వరికూటి అశోక్ బాబు, సంతనూతల పాడు (ఎస్సీ) మేరుగ నాగార్జున, అద్దంకి పాణెం చిన్న హనిమిరెడ్డి, పర్చూరు ఎడం బాలాజీ, చీరాల కరణం వెంకటేశ్ దర్శి డా. బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, యర్రగొండపాలెం (ఎస్సీ) ` తాటిపర్తి చంద్రశేఖర్, గిద్దలూరు ` కుందూరు నాగార్జున రెడ్డి, ఒంగోలు బాలినేని శ్రీనివాసరెడ్డి (వాసు), కొండపి (ఎస్సీ) ఆదిమూలపు సురేష్, కనిగిరి దద్దాల నారాయణ యాదవ్, మార్కాపురం అన్నా రాంబాబు, కందుకూరు బుర్రా మధుసూదన్ యాదవ్, కావలి రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి, కోవూరు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి, నెల్లూరు సిటీ మహమ్మద్ ఖలీల్ అహ్మద్, నెల్లూరు రూరల్ ఆదాల ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి ` మేకపాటి రాజగోపాల్ రెడ్డి, ఆత్మకూరు ` మేకపాటి విక్రమ్ రెడ్డి, సర్వేపల్లి కాకాని గోవర్ధన్ రెడ్డి, గూడూరు(ఎస్సీ) ` మేరిగ మురళీధర్, శ్రీకాళహస్తి ` బియ్యపు మధుసూదన్‌రెడ్డి, సూళ్లూరుపేట (ఎస్సీ) `కిలివేటి సంజీవయ్య, వెంకటగిరి ` నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, తిరుపతి ` భూమన అభినయ్‌రెడ్డి, సత్యవేడు ` నూకతోటి రాజేశ్, కుప్పం ` కేజే భరత్, పలమనేరు ` ఎన్.వెంకటే గౌడ, చంద్రగిరి ` చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, గంగాధర నెల్లూరు (ఎస్సీ) ` కలతూరు కృపాలక్ష్మి, నగరి ` ఆర్‌కే రోజా, పూతలపట్టు ` డాక్టర్ సునీల్‌కుమార్, చిత్తూరు ఎం. విజయానందరెడ్డి, మదనపల్లె` నిషార్ అహ్మద్, పుంగనూరు ` పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పీలేరు చింతల రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లె ` పెద్దిరెడ్డి ద్వారకా నాథ్‌రెడ్డి, రాజంపేట `ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, కోడూరు (ఎస్సీ) కె.శ్రీనివాసులు, రాయచోటి గడికోట శ్రీకాంత్ రెడ్డి, జమ్మలమడుగు డా.మూలే సుధీర్‌రెడ్డి, కడప ` అంజద్ బాషా, బద్వేలు (ఎస్సీ) డా.దాసరి సుధ, పులివెందుల వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, కమలాపురం రవీంద్రనాథ్ రెడ్డి, మైదుకూరు రఘురామిరెడ్డి, ప్రొద్దుటూరు రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, కోడుమూరు (ఎస్సీ) ఆదిమూలపు సతీశ్, ఆదోని వై.సాయి ప్రసాద్‌రెడ్డి, కర్నూలు ఎండీ ఇంతియాజ్, మంత్రాలయం వై. బాలనాగిరెడ్డి, ఎమ్మిగనూరు బుట్టారేణుక, పత్తికొండ కంగాటి శ్రీదేవి, ఆలూరు బి. విరూపాక్షి నందికొట్కూరు (ఎస్సీ) డాక్టర్ దారా సుధీర్, బనగానపల్లి కాటసాని రామిరెడ్డి, ఆళ్లగడ్డ గంగుల బ్రిజేంద్రరెడ్డి (నాని), శ్రీశైలం శిల్పా చక్రపాణిరెడ్డి, నంద్యాల శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, పాణ్యం కాటసాని రాంభూపాల్‌రెడ్డి, డోన్ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, కదిరి బీఎస్ మక్బూల్ అహ్మద్, పుట్టపర్తి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, హిందూపురం టీఎన్. దీపిక, ధర్మవరం కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి, పెనుకొండ కేవీ ఉషశ్రీ చరణ్, మడకశిర ఈర లక్కప్ప, రాప్తాడు తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి, శింగనమల (ఎస్సీ) మన్నెపాకుల వీరాంజనేయులు, తాడిపత్రి కేతిరెడ్డి పెద్దారెడ్డి, అనంతపురం అర్బన్ అనంత వెంకటరామిరెడ్డి, గుంతకల్లు వై. వెంకటరామిరెడ్డి, ఉరవకొండ వై. విశ్వేశ్వరరెడ్డి, కల్యాణదుర్గం తలారి రంగయ్య, రాయదుర్గం మెట్టు గోవిందరెడ్డి.

ఎంపీ అభ్యర్థులు..

అరకు తనూజ రాణి, శ్రీకాకుళం పేరాడ తిలక్, విజయనగరం బెల్లాన చంద్రశేఖర్, విశాఖపట్నం బొత్స ఝాన్సీ, కాకినాడ చలమలశెట్టి సునీల్, అమలాపురం రాపాక వరప్రసాద్, రాజమండ్రి గూడూరు శ్రీనివాసరావు, నరసాపురం ఉమాబాల, ఏలూరు కారుమూరి సునీల్‌కుమార్, మచిలీపట్నం సింహాద్రి చంద్రశేఖర్‌రావు, విజయవాడ కేశినేని శ్రీనివాస్, గుంటూరు కిలారి వెంకట రోశయ్య, నరసరావుపేట పోలుబోయిన అనిల్‌కుమార్, బాపట్ల నందిగం సురేశ్, ఒంగోలు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, నంద్యాల పోచా బ్రహ్మానందరెడ్డి, కర్నూలు బీవై రామయ్య, అనంతపురం మాలగుండ్ల శంకర నారాయణ, , హిందూపురం జోళదరాశి శాంత, కడప వైఎస్ అవినాశ్ రెడ్డి, ,నెల్లూరు విజయసాయి రెడ్డి, తిరుపతి మద్దిల గురుమూర్తి, రాజంపేట పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, చిత్తూరు ` ఎన్ రెడ్డప్ప

వైఎస్ చివరి కోరిక రాహుల్ గాంధీని ప్రధాని చేయడం

మొదటిపేజీ తరువాయి..
సభలో షర్మిల మాట్లాడుతూ కేవలం భూముల కోసం విశాఖ స్టీల్ ఫ్లాంట్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నష్టాల్లోకి తీసుకెళ్లారని మండిపడ్డారు. స్టీల్ ఫ్లాంట్ కోసం టీడీపీ అధినేత చంద్రబాబు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. పాలకపక్షం, ప్రతిపక్షం బీజేపీకి తొత్తులుగా మారాయని అన్నారు. బాబు లానే స్టీల్ ఫ్లాంట్ కోసం జగన్ కూడా ఉద్యమించలేదని నిలదీశారు. చంద్రబాబు బీజేపీతో ఎందుకు పొత్తు పెట్టుకున్నారని ప్రశ్నించారు. టీడీపీ, వైసీపీ, బీజేపీ చేతుల్లో ఉన్నాయన్నారు.బీజేపీ అంటే బాబు జగన్ పవన్ అని చెప్పారు. జగన్ రెడ్డి దేనికి సిద్ధమని ప్రశ్నించారు. సిద్ధం సభ కోసం రూ. ఆరు వందల కోట్లు ఖర్చుపెట్టారని మండిపడ్డారు. జగన్‌కు పబ్లిసిటీ పిచ్చి పట్టుకుందన్నారు. బీజేపీతో అక్రమ పొత్తు పెట్టుకోవడానికి సిద్ధమా అని ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్ట్, విశాఖ రైల్వేజోన్, స్టీల్ ఫ్లాంట్ ప్రైవేటీకరణ చేయడానికి సిద్ధమా అన్నారు. మహిళలను, రైతులను, యువకులను మోసం చేయడానికి సిద్ధమా అని ప్రశ్నించారు. జగన్ననను ప్రజలు ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా జగన్ మాఫియానే అని చెప్పారు. మద్యం పేరుతో దోపిడి చేస్తున్నారని మండిపడ్డారు. జగనన్న వాగ్దానాలు మద్యం షాపుల్లో నిలబెట్టుకున్నారని ఆరోపించారు. జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రత్యేకహోదా కోసం ఎప్పుడైనా ప్రశ్నించారా అన్నారు. మాజీ మంత్రి వివేకా కేసులో అంతకులను కాపాడటానికి జగన్ ఢిల్లీ వెళ్తున్నారన్నారు. ప్రత్యేక హోదా రావాలి అంటే – ఏపీలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని చెప్పారు. విశాఖ స్టీల్ ఫ్లాంట్ ప్రభుత్వ రంగంలో ఉండాలంటే – కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. తన పుట్టినిల్లు ఏపీలో ప్రజలకు అన్యాయం జరుగుతుందనే తాను పోరాటం చేస్తున్నానని షర్మిల పేర్కొన్నారు.

కెసిఆర్ తో ప్రవీణ్ కుమార్ భేటీ

మొదటిపేజీ తరువాయి..
పేర్కొన్నారు. భారాస 'బీఎస్పీ పొత్తు ఒప్పందంలో భాగంగా ఆయన నాగర్ కర్నూలు నుంచి పోటీ చేస్తారని ప్రకటించారు. అయితే అనూహ్యంగా బిఎస్పీని వీడడం సంచలనం కలిగించింది. ఎన్ని ఒడుదొడుకులు వచ్చినా ముందుకు సాగాల్సిందే. ఇదే నేను నమ్మిన నిజమైన ధర్మం. మా పొత్తు గురించి వార్త బయటకు వచ్చిన వెంటనే భాజపా దాన్ని భగ్నం చేయాలని విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఈ కుట్రలకు భయపడి నేను నమ్ముకున్న విలువలకు తిలోదకాలు ఇవ్వలేను. నా ప్రస్థానాన్ని ఆపలేను. చివరి వరకు బహుజన వాదాన్ని నా గుండెల్లో పదిలంగా దాచుకుంటా అని ప్రవీణ్ కుమార్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. తెలంగాణలో భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత ఇక బీఎస్పీదే అ

కవిత అరెస్టు బీజేపీ, కాంగ్రెస్ కుట్ర

బిఆర్ఎస్ నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి

మెదక్, మార్చి 16 (నిఘా న్యూస్): ఎమ్మెల్సీ కవిత అరెస్టును వ్యతిరేకిస్తూ మెదక్, నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్, రాందాస్ చౌరస్తాలో ఎమ్మెల్యే సునీత రెడ్డి,జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి నర్సాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ర్యాలీ, మెదక్ లో పెద్ద ఎత్తున నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం రాందాస్ చౌరస్తా నుండి పోస్ట్ ఆఫీస్ దగ్గర అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా ఈడి డౌన్ డౌన్ అంటూ ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం దోపిడీ రాజ్యం అంటూ నినాదాలు చేశారు.అనంతరం సునితా రెడ్డి మాట్లాడుతు అక్రమ కేసులను ఎత్తి వేసేంతవరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాక్షేత్రంలో పోరాటం కొనసాగిస్తామని వారు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పద్మ మాట్లాడుతూ అరెస్టు అప్రజాస్వామికం, అక్రమం, అనైతికం అని తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. అక్రమ అరెస్టుపై పిటిషన్ వేస్తాం.సుప్రీం కోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా కావాలనే శుక్రవారం అరెస్ట్ చేశారనీ ఈ అరెస్టును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందనీ

న్యాయపరంగా పోరాడతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దొంతి రెడ్డి సంతోష్ రెడ్డి నర్సాపూర్ మున్సిపల్ పట్టణ ఛైర్మెన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నయీం ఉద్దీన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చంద్రా గౌడ్, మున్సిస్పల్ ఛైర్మెన్ చంద్రపాల్ వైస్ చైర్మన్ మల్లికార్జున గౌడ్ మన్సూర్ యువ నాయకులు జెడ్పీటీసీ లు బాభ్యా నాయక్, సంతోష్ మేఘమాల కవితా అమర్ సింగ్,ఆంజనేయులు, రమేష్ గౌడ్, ఎంపీపీలు హలావత్ రాజు నాయక్, మంజుల కాశీనాథ్,కల్లూరి హరి కృష్ణ,వావిలాల నర్సింలు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు భోగ శేకర్,రాజా రమరణ గౌడ్,సార రామా గౌడ్, వీరన్న గారి శ్రీనివాస్ రెడ్డి,భూపాల్ రెడ్డి,భోగ శేకర్,నర్సాపూర్ పార్టీ పట్టణ అధ్యక్షులు పంబల్ల బిక్షపతి, సీనియర్ నాయకులు సత్యం గౌడ్, తొంటవెంకటేష్ సూరారం నర్సింలు, షేక్ హుస్సేన్ కౌన్సిలర్ లు దావూద్ ఖాన్ పంబల్ల రాంచందర్, తంగేడుపల్లి ఆంజనేయులు, బిఆర్ఎస్ కే వీ జిల్లా అధ్యక్షులు శివ శంకర్ రావు, ఎంపీటీసీ గుంజరి ప్రవీణ్ సర్పంచ్ లు శ్రీశైలం యాదవ్ సేనాదిపతి రవి కుమార్,జితేందర్ రెడ్డి మెదక్ హవేళిఘన పూర్ మండలం రామాయంపేట పట్టణం పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్,సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, నాగరాజ్,మున్సిపల్ కౌన్సిలర్లు జయరాజ్ వసంత్ రాజ్, నర్వ లక్ష్మీనారాయణ గౌడ్, నాయకులు రాగి అశోక్ లింగారెడ్డి, బొందుల కృష్ణ,కిష్టయ్య,చంద్రం, శ్రీహరి, బాలరాజు కిషన్, మెహన్, సాయిలు, లింగం,సతీష్ రావు, రామచంద్ర రెడ్డి, సాయ గౌడ్, యామి రెడ్డి, రమేష్ ఫుల్ సింగ్,కిరణ్ జుబేర్, చాంద్ పాషా, పెద్ద ఎత్తున కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహం ఆవిష్కరణ

రామంతపూర్, మార్చి 16 (నిఘా న్యూస్): రామాంతపూర్ డివిజన్ రజక సేవా సంఘం లో ఎర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పేదల విముక్తి కోసం పోరాటం చేసిన యోధురాలు చిరస్మరణయురాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రజక సేవా సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి లింగమయ్య కమిటీ సభ్యులు బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి సూరం శంకర్ చాంద్ పాషా బోసాని పవన్ మద్దురి శ్రీనివాస్ శ్రీకాంత్ గౌడ్,రత్నం అనంద్, ఆపిల్ శ్రీనివాస్,మహిళా నాయకురాలు స్వప్నా కుర్నా లక్ష్మి, లక్ష్మి సబితా తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు

కాలనీ ప్రతినిధులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్, మార్చి 16 (నిఘా న్యూస్): ఉప్పల్ డివిజన్‌లోని కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలకు భారీగా నిధులు మంజూరు చేయించినట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ ప్రాంత అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తున్నట్టుగా చెప్పారు. అందులో భాగంగానే న్యూ శాంతి నగర్ లోని కమ్యూనిటీ హాల్ కు సైతం నిధుల కేటాయింపు జరిగిందన్నారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు పరమేశ్వర్ రెడ్డి నిధుల మంజూరుకు సంబంధించిన ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. ఇదే తరహాలో ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టినట్టుగా తెలిపారు. కార్యక్రమంలో గంట చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేష్ సత్యనారాయణ చారి, సైదులు శ్రీధర్ సత్యనారాయణ, భాస్కర్ పరుశురాం శివకుమార్ ప్రభాకర్ సంతోష్ పాల్గొన్నారు

చిలుకా నగర్ కాంగ్రెస్ అధ్యక్షునిగా రాజేష్ ముదిరాజ్

చిలుకా నగర్, మార్చి 16 (నిఘా న్యూస్): చిలుకా నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ను డివిజన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాజేష్ ముదిరాజ్ మాట్లాడుతూ అధ్యక్ష పదివి రావడానికి సహకరించి ఎల్లప్పుడూ నన్ను ప్రోత్సహిస్తున్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేసిన హరి వర్ధన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. డివిజన్ లోని ప్రతి కార్యకర్తను అందరిని కలుపుకొని ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమంలో అందరి మమేకం చేసుకొని విజయవంతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. రాబోయే ఎలక్షన్ లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు శ్రమిస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మహిళా నాయకురాలు యూత్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా పోషణ పక్వాడా

పెబ్బేరు, మార్చి 16 (నిఘా న్యూస్): పెబ్బేరు మున్సిపాలిటీలోని 8వ వార్డులో అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ శనివారం నిర్వహించారు.మార్చి 9 నుంచి 23 వరకు ఈ వేడుకలు ఉంటాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీ దేవి తెలిపారు.ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ మాట్లాడుతూ పోషక ఆహారం తీసుకుని మహిళలు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని అన్నారు.అందులో బాగంగా పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు రామచందర్, అంగన్వాడి కార్యకర్తలు ఉమామహేశ్వరి, వెంకటేశ్వరమ్మ,ప్రేమలత,స్వర్ణలత,రాధ ఆశా కార్యకర్తలు ఇందిరమ్మ,సరళ చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

మోదీ సభకు పెబ్బేరు బిజేపి నేతలు

పెబ్బేరు, మార్చి 16 (నిఘా న్యూస్): ప్రధాని నరేంద్ర మోదీ శనివారం తెలంగాణలో పర్యటనలో భాగంగా రెండో రోజు నాగర్ కర్నూల్ లో నిర్వహించే విజయ సంకల్పయాత్రలో పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా పెబ్బేరు మండలం బీజేపీ నాయకులు భగవంతు యాదవ్,నరసింహ్మనాయుడు,దేవేందర్‌నాయుడు,ప్రకాష్ శెట్టి,గోవిందు నాయుడు,కుబేర్ లక్ష్మీనారాయణ పలువురు బిజేపి నాయకులు వాహనాల్లో బయలు దేరారు.

పాలేరులో మోడీ దిష్టిబొమ్మ దహనం

పాలేరు, మార్చి 16 (నిఘా న్యూస్): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేయడాన్ని మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపు మేరకు కవిత అరెస్ట్‌ను నిరసిస్తూ శనివారం ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్ లో రాస్తా రోకో నిర్వహించి మోడీ, దిష్టి బొమ్మను దహనం చేసి నిరసిన తెలిపారు.ఈ కార్యక్రమానికి తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు భాషబోయిన వీరన్న,సారథ్యం వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరి వీడాలని అధికారాన్ని అడ్డం పెట్టుకొని రాజ్యాంగ విరుద్ధ పనులు సరికాదని అధికారం ఎవరికి స్వార్థం కాదని వారు అన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు ఈడి మోడీ అని నినాదాలు చేశారు. సుప్రీంకోర్టులో కేసు విచారణ జరుగుతున్నప్పుడే ఎలా అరెస్ట్ చేస్తారని మండిపడ్డారు. మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రజా కోర్టులో కాంగ్రెస్, బీజేపీలకు శిక్ష తప్పదని హెచ్చరించారు. ముందు ఈడి తర్వాత మోడీ ఈ పరిణామాలు ఊహించినవే అని వీరన్న అన్నారు. కోర్టు వేళలు ముగిసిన తర్వాత సోదాల పేరుతో వచ్చి అరెస్టు చేయడం సరికాదన్నారు. ఇలాంటి అక్రమము కేసులకు భయపడేది లేదన్ని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో ప్రజలే దీనికి సమాధానం చెబుతారని మీడియా సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ

అధ్యక్షుడు భాషాబోయిన వీరన్న, ఉపాధ్యక్షులు ఆర్మీ రవి ఎర్రగడ్డ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రగడ్డ గ్రామ అధ్యక్షులు పోలేపొంగు వెంకటేశ్వర్లు వి.వెంకట రెడ్డి,అంగీరేకుల రమణ,గ్రామ శాఖ అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐగా చంద్ర శేఖర్ బాధ్యతలు

అన్నపురెడ్డిపల్లి, మార్చ్ 16 (నిఘా న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్ఐ గా సి.హెచ్ చంద్ర శేఖర్ శనివారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలోని శాంతిభద్రతలు పరిరక్షణకు ప్రజలందరూ సహకరించాలని, పోలీసు స్టేషన్ కు వచ్చే బాధితుల సమస్యల పరిష్కారానికి ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంతో జవాబుదారిగా వ్యవహరించి సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి కలవవచ్చునని అన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ముందస్తు ప్రణాళికలతో

ఎన్నికలలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తామని తెలిపారు. అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ కి రావడానికి నాకు చాలా సంతోషంగా ఉందని, మండల ప్రజలకు గ్రామ ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నచో నేరుగా సంప్రదించాలని, ఇతరులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ప్రజల రక్షణకోసం నిరంతరం పనిచేస్తానన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ని పలువురు శాలువతో సన్మానించారు. పలువురు ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు పోలీసు సిబ్బంది గ్రామస్తులు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

కేంద్రంలో మళ్లీ బిజెపి ప్రభుత్వమే

తూప్రాన్, మార్చి 16 (నిఘా న్యూస్): కేంద్రంలో మళ్లీ రానున్నది బిజెపి ప్రభుత్వం అని మెదక్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నరసింహారెడ్డి పేర్కొన్నారు. శనివారం తూప్రాన్ లో తూప్రాన్ మండలాల చెందిన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సోమవారం లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో జరిగే బూత్ స్థాయి కార్యకర్తలు నాయకులు సీనియర్ నాయకులు సమావేశంలో తప్పకుండా ఉండి విజయవంతం చేయాలని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి విచ్చేస్తున్నారని తెలిపారు. మెదక్ పార్లమెంటు నుండి రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపించి బిజెపి సత్తా చాటాలన్నారు. యువకులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేసే మోడీ ప్రభుత్వాన్ని మళ్లీ తీసుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ అధ్యక్షులు రామునిగారి మహేష్ గౌడ్ మండల శాఖ అధ్యక్షులు మహేష్ యాదవ్ గజ్వేల్ అసెంబ్లీ కన్వీనర్

సాయిబాబా మెదక్ అసెంబ్లీ కన్వీనర్ మధు జిల్లా ఉపాధ్యక్షులు భూమన్నగారి జానకిరామ్ గౌడ్, ఓ బి సి రాష్ట్ర కార్యవర్గం సభ్యులు బండారు దుర్గరాజు యాదవ్, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు స్వర్గం మురళి తాటి విట్టల్, మాసాపేట అంజాగౌడ్ సంపత్, సాయి, అనిల్ మదు తదితరులు పాల్గొన్నారు.

ఇకముందు మట్టి రోడ్లు కనబడవు

10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

బీరోలు సొసైటీ డైరెక్టర్ రామ సహాయం నరేష్ రెడ్డి

పాలేరు, మార్చి 16 (నిఘా న్యూస్): అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఇప్పటికే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు ప్రభుత్వం అమలు చేసిందని, ప్రతి గ్రామంలో ఒక మట్టి రోడ్డు కూడా లేకుండా చేసి అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని బీరోలు సొసైటీ డైరెక్టర్ రామ సహాయం నరేష్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం జూపెడ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా విడుదలైన 10 లక్షల వ్యయంతో రెండు సిసి రోడ్ల నిర్మాణాన్ని బీరోలు సొసైటీ డైరెక్టర్ రామ సహాయం నరేష్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వం అని ఈ ప్రజా పాలనలో ప్రజలే పాలకులని ఇప్పటికే ప్రభుత్వం ప్రజల ముందుంచిన 6 గ్యారంటీలను, ప్రభుత్వం అమలు చేసిందని, రానున్న రోజుల్లో ప్రతి గ్రామంలో మట్టి రోడ్డు అనేది లేకుండా ప్రతి గ్రామాన్ని సిసి రోడ్లు నిర్మించి అభివృద్ధి చేయడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని వారు అన్నారు. అదేవిధంగా జూపెడ ఎంపీటీసీ లంజపల్లి రజిత మాట్లాడుతూ 10 లక్షలు ఎన్ఆర్ఈజీఎస్

నిధుల కింద 10 లక్షలతో మా జూపెడ గ్రామానికి రెండు సిసి రోడ్లు విడుదలైనందుకు చాలా సంతోషంగా ఉంది, ఇందులో మొదటిది లంజపల్లి కనకయ్య ఇంటి దగ్గర నుండి జినక రవీందర్, ఇంటి వరకు, రెండవది ఆర్ అండ్ బి రోడ్డు నుండి స్మశాన వాటిక వరకు శాంక్షన్ అయిందని ఎంపీటీసీ రజిత, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి కవిత, నరేందర్ రెడ్డి,శ్రీకాంత్, మట్టే వీరబాబు, మాజీ సర్పంచ్ లంజపల్లి వెంకన్న, ఈడబోయిన నరేష్, సుమన్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత

పెబ్బేరు, మార్చి 16 (నిఘా న్యూస్): వనపర్తి నియోజకవర్గం గోపాల్ పేట మండల కేంద్రానికి చెందిన శివశంకర్ కరెంట్ షాక్ కు గురై ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స చేయించుకున్నారు.ఇందుకు సంబంధించి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ మంజూరికి దరఖాస్తు చేసుకోగా 60 వేలు మంజూరయ్యాయి. మంజూరైన చెక్కును శనివారం ఎమ్మెల్యే వనపర్తి లోని తన నివాసంలో లబ్ధి దారులకు అందజేశారు.గత ప్రభుత్వ పాలనలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరికి సంవత్సరాల తరబడి ఎదురు చూసే వాళ్ళమని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలల్లోనే తమకు చెక్కులను మంజూరు చేసిందని లబ్ధిదారుడు ఎమ్మెల్యే మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు సత్యశీలరెడ్డి, శివన్న,చంద్రశేఖర్,మల్లేష్ నాగ శేషు,వెంకటయ్య, వెంకట్రాములు, భాస్కర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

హిల్ కాలనీలో పోషన్ పక్వాడ్

నాగార్జునసాగర్, మార్చి 16 (నిఘా న్యూస్): నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ ఒకటవ అంగన్వాడి సెంటర్ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం లో బాగంగా శనివారం నాడు అంగన్వాడీ కేంద్రం లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయా ప్రియాంక బాలింతలు,పిల్ల తల్లులు పాల్గొన్నారు.

కవిత అరెస్టు అక్రమం

మున్సిపల్ కౌన్సిలర్ రమేష్.జీ

నాగార్జునసాగర్, మార్చి 16 (నిఘా న్యూస్): కల్వకుంట్ల కవిత అరెస్టుకు నిరసనగా నాగార్జునసాగర్ టౌన్ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాచర్ల, హైదరాబాద్ జాతీయ రహదారిపై రాస్తారోకో కార్యక్రమం చేపట్టిన టి.ఆర్.యస్.నాయకులు.. నాగార్జునసాగర్ టౌన్ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలో కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా మాచర్ల హైదరాబాద్ జాతీయ రహదారిపై ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రమేష్ జి మాట్లాడుతూ కేంద్ర దర్యాప్తు సంస్థని బిజెపి ప్రభుత్వం తమ జేబు సంస్థగా మార్చుకొని కెసిఆర్ కుటుంబంపై కక్ష సాధింపు చర్యలకు దిగిందని ప్రజాస్వామ్యంలో ఇటువంటి చర్యలు సమంజసం కాదని, ప్రజలు అందరూ గమనిస్తూ ఉన్నారని తెలంగాణ రాష్ట్ర ప్రజలు త్వరలోనే బిజెపికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు, తక్షణమే కల్వకుంట్ల కవితను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు హీరే కార్ రమేష్ జి.చాంద్ బాషా, వీరయ్య, కృష్ణయ్య, చంద్రమౌళి నాయక్, వెంకటయ్య యాదవ్,ఊర శ్రీనివాస్, సిరికొండ మధు, గుజ్జుల కొండలు, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ లో క్యూలెస్ట్ స్లీప్ కాన్సర్ట్

హైదరాబాద్, మార్చి 16 (నిఘా న్యూస్): ప్రపంచ నిద్ర దినోత్సవం సందర్భంగా భారత దేశ స్లీప్ స్పెషలిస్ట్ సెంచరీ మ్యాట్రెస్, బిగ్ ఎఫ్ఎమ్ ల సంయుక్త ఆధ్వర్యంలో దేశంలోనే అతిపెద్ద 'క్యూలెస్ట్ స్లీప్ కాన్సర్ట్' ఈవెంట్ ను నిర్వహించినట్లు సెంచరీ మ్యాట్రెస్ జీఎం.విజయ్ కుమార్ మిక్కిలినేని, బిగ్ ఎఫ్ఎం సీఓఓ సునీల్ కుమారన్ లు శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ సౌండ్ స్లీప్ ప్రాముఖ్యతను, ప్రజలు వారి నిద్ర సమస్యలను అధిగమించడంలో సహాయ పడేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. స్వరం బ్యాండ్ స్వరాలకు విశ్రాంతిని, నూతనోత్తేజాన్ని పొందినట్లు ఇందులో పాల్గొన్నవారు తమ అనుభూతిని వివరించినట్లు తెలిపారు. స్లీప్ కచేరీకి హాజరైన వారు సరస్సు దగ్గర మృదువైన లైటింగ్, కలలు కనే పొగమంచుతో ఒక నిర్మలమైన వాతావరణాన్ని అనుభూతి చెందినట్లు తెలిపారని చెప్పారు.

కార్మికులకు ద్రోహం చేస్తున్న కార్మిక సంఘాలు

- కార్మికులను విస్మరిస్తే కాంగ్రెస్ కె నష్టం
- ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహాసభల ప్రారంభ సభలో కూనంనేని
- అమర వీరుల స్తూపాన్ని ప్రారంభించిన తిమ్మినేని

ఖమ్మం, మార్చి 16 (నిఘా న్యూస్): పోరాటాలు, త్యాగాలతోనే కార్మికులకు హక్కులు సాధించ బడ్డాయని అదే కోవలో హక్కులు, సంక్షేమ పథకాల కోసం పోరాడక తప్పదని కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ మూడవ రాష్ట్ర మహాసభలు స్థానిక బివి రామారావు ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మహాసభల ప్రారంభ సూచికగా ఎంప్లాయిస్ యూనియన్ పతాకాన్ని సీనియర్ నాయకులు పద్మాకర్ ఆవిష్కరించగా అమరుల స్తూపాన్ని తిమ్మినేని రామారావు ఆవిష్కరించారు. అనంతరం ఎస్.బాబు అధ్యక్షతన ప్రారంభమైన మహాసభలో సాంబశివరావు మాట్లాడుతూ 1956లో ఆర్టీసీలో ఉద్భవించిన మొట్టమొదటి సంఘం ఎంప్లాయిస్ యూనియన్ ఆర్టీసీ కార్మికులకు అనేక హక్కులను సాధించిపెట్టిందన్నారు. సంఘాన్ని చీల్చేందుకు అనేక మార్లు ప్రయత్నం జరిగినా ద్రోహులకు బుద్ధి చెబుతూ కార్మికులు ఏఐటియుసి అనుబంధ ఎంప్లాయిస్ –యూనియన్ పక్కనే నిలిచారని ఆయన గుర్తు చేశారు. గుర్తింపు సంఘంగా అనేక మార్లు ఎంప్లాయిస్ యూనియన్ గెలుపొందిందని సింగరేణి సహా పలు సంస్థల్లో ఏఐటియుసి అనుబంధ సంఘాలు గుర్తింపు సంఘంగా తమ సత్తాను చాటుతున్నాయని ఆయన తెలిపారు. కానీ కొంత మంది నాయకులు పదవుల కోసం కార్మికుల త్యాగాలను ఫణంగా పెట్టి విచ్ఛిన్నకర శక్తులతో చేతులు కలుపుతున్నారని అంతిమంగా ఎర్ర జెండానే కార్మికులకు అండగా నిలుస్తుందన్నారు. "నిబద్ధత లేని కార్మిక సంఘాలతో ఎప్పుడైనా ప్రమాదమేనన్నారు. సింగరేణిని ఉదాహరణగా తీసుకుంటే కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఐఎన్టియుసి,–బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు టిబిజికెఎస్ సంఘంగా ఉంటున్నారని ప్రతిసారి వారిని ఏఐటియుసినే ఢీ కొంటుందన్నారు. ఆర్టీసీలో సైతం ఎంప్లాయిస్ "యూనియన్ను విచ్ఛిన్నం చేసి పబ్బం గడుపు కోవాలని కొందరు ప్రయత్నించారని వారు శాశ్వతంగా చరిత్ర హీనులుగా మిగిలిపోక తప్పదన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్మికుల పక్షాన ఆలోచన చేయాలని మూడు నెలల్లో 22 కోట్ల మంది మహిళలను గమ్యాలకు చేర్చిన ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఫిట్మెంట్ పెంచాలని, పెండింగ్లో ఉన్న డిఏలను వెంటనే విడుదల చేయాలని కూనంనేని డిమాండ్ చేశారు. ఈ సభలో సిపిఐ జాతీయ –సమితి సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్ బోస్,ఇ.వెంకన్న, సిపిఐ ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శులు పోటు ప్రసాద్, ఎస్.కె.సాబీర్పాషా, ఎంప్లాయిస్ యూనియన్ సీనియర్ నాయకులు పద్మాకర్, గౌరవాధ్యక్షులు వెంకట్ గౌడ్, ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహాన్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు దామోదర్ నర్సయ్య, కె.భాస్కర్రావు, తిమ్మినేని రామారావు,పాటి అప్పారావు, పిల్లి రమేష్ పాల్గొన్నారు. రాష్ట్రంలోని అన్ని డిపోలకు ప్రాతినిధ్యం వహిస్తూ 250 మంది ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరయ్యారు.

చెప్పిన ప్రతి మాట నిలబెట్టుకుంటాం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నేలకొండపల్లి, మార్చి 16 (నిఘా న్యూస్): చెప్పిన ప్రతి మాట ఇచ్చిన ప్రతి హామీ కాంగ్రెస్ పార్టీ నిలబెట్టు కుంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం చెన్నారంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. చెరువు మదారం గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. పైనంపల్లిలో ఓ వివాహ వేడుకకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపే ఐదు గ్యారెంటీ లను అమలు చేశామన్నారు. ఎన్నికల కోడ్ ముగిశాక మరో హామీని కూడా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాల్లోఎంపీపీ వజ్జ రమ్య, శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, కుక్కల హనుమంతరావు, మామిడి వెంకన్న, వెన్నపూసల సీతారాములు, కొడాలి గోవింద రావు, అరేకట్ల గురవయ్య, ఈపూరి శ్రీనివాస రెడ్డి, రాము, బట్ట పోతుల కిరణ్, పుల్లయ్య, సైదులు, వెంకటేశ్వరరావు, అంజని, నాగరాజు, రమేష్, కట్టేకొల సుధాకర్, మైసా శంకర్, బొడ్డు బొందయ్య, మదార్, శ్రీను, రామారావు, సుభాని తదితరులు ఉన్నారు.

జిల్లాస్థాయిలో మడిపల్లి విద్యార్థుల ప్రతిభ

పెద్దపెల్లి, మార్చి 16 (నిఘా న్యూస్): కాల్వశ్రీరాంపూర్ మండలం మడిపల్లి కాలనీలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి ఎ.మన్విత్ జిల్లా స్థాయిలో నిర్వహించిన ఏకపాత్రాభినయం పోటీలో అత్యంత ప్రతిభ కనబరిచారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నేషనల్ గ్రీన్ కోర్ (ఎన్జిసి) ఎకో క్లబ్ సభ్యులైన విద్యార్థినీ, విద్యార్థులకు పోటీలను నిర్వహించారు. డ్రామా, మోనో యాక్షన్ విభాగాల్లో, జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో మడిపల్లి కాలనీ విద్యార్థి మన్విత్ అత్యంత ప్రతిభ కనబరిచి, మూడవ స్థానంలో నిలిచారు. విద్యార్థికి చక్కటి శిక్షణనిచ్చి జిల్లా స్థాయిలో ప్రతిభను కనబరిచేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న గైడ్ టీచర్ మారెపల్లి జ్యోతిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరారెడ్డి, ఇతర ఉపాధ్యాయినులు అభినందించారు. అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో నిలిచిన మన్విత్ ను మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య, ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి సిరిమల్ల మహేష్, ఎస్సీ కాలనీ ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, మడిపల్లి కాలనీ పాఠశాల హెచ్.ఎం వీరారెడ్డి ఉపాధ్యాయినులు పిల్లల తల్లిదండ్రులు విద్యా కమిటీ చైర్మన్ సభ్యులు పలువురు అభినందించారు.

ఘనంగా లక్ష్మి నరసింహ స్వామి ఉత్సవాలు

ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ రమేష్ బాబు

కోరుకొండ, మార్చ్ 16 (నిఘా న్యూస్): ఈనెల 25వ తేదీ వరకు జరిగే కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ డి ఎల్వి రమేష్ బాబు అన్నారు. శనివారం ఆయన దేవాలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానానికి దత్తత దేవాలయమైన కోరుకొండ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి ప్రతి సంవత్సరం కల్యాణం జరుగుతుందని, అందులో భాగంగా ఈనెల 20వ తేదీన స్వామి కళ్యాణం రథోత్సవం జరుగుతుందన్నారు.అలాగే ఇటీవల ఆర్డిఓ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ మీటింగ్ జరిగిందని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. అలాగే స్థానిక శాసనసభ్యులు జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో కొన్ని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. స్థానిక ఉత్సవ కమిటీ సహకారం ఉత్సవాల అధికారిని నేను ఉత్సవాలు ఎటువంటి ఇబ్బంది జరగకుండా ముఖ్యంగా సాధారణ భక్తులకు ఉచిత దర్శనం క్యూ లైన్ లో ఏర్పాట్లు, విఐపి దర్శనం ద్వారా ఎటువంటి ఆటంకం సాధారణ భక్తులకు జరక్కుండా ఏర్పాట్లు చేయడం జరుగు తుందన్నారు. అలాగే అన్నవరం దేవస్థానం నుండి 150 మంది ఉద్యోగులను ఉత్సవాలలో భాగంగా డ్యూటీ వేయడం జరిగిందని అలాగే మధ్యాహ్నం రెండు గంటలకు రథోత్సవంలో స్వామివారి ఊరేగింపు ఊరంతా ఇక్కడ జరగడం ఆచారమని, ఊరేగింపు అనంతరం రాత్రి కళ్యాణం జరుగుతుంది అన్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతుందని రమేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో హరిచంద్ర ప్రసాద్ రెడ్డి, చందు, సూపరింటెండెంట్ సూర్యనారాయణ వీర్రాజు రమేష్ మూర్తి రవి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దహనం

సైనిక్ పురి, మార్చి 16 (నిఘా న్యూస్): భారత జాగృతి అధ్యక్షురాలు, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టును నిరసిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ పక్షపాత వైఖరిని ఖండిస్తూ బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి రాధిక చౌరస్తా, మల్లాపూర్ శివ హోటల్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఐటి, ఈడి, సిబిఐ లాంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలను ప్రతిపక్ష పార్టీలను అణచివేసేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. అక్రమ కేసులను ఎత్తివేసేంతవరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాక్షేత్రంలో పోరాటం కొనసాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ రావు నగర్ కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి, మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి కాసం మహిపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శులు ఉద్యమ కారులు మహిళలు పాల్గొన్నారు.

నాచారంలో కవిత అరెస్టుకు నిరసన

నాచారం, మార్చ్ 16 (నిఘా న్యూస్): ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశం మేరకు నాచారం వైజయంతి టాకీస్ వద్ద నాచారం డివిజన్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను కాల్చడం జరిగింది. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఒక మహిళను ఎన్నికల షెడ్యూల్ వచ్చే ముందు రోజు అరెస్టు చేయడం దుర్మార్గం అని అన్నారు. తెలంగాణ ప్రజలు బిజెపి చేస్తున్న కుట్ర రాజకీయాలను రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తప్పకుండా తిప్పి కొడతారని తెలిపారు. కార్యక్రమంలో మేకల ముత్యం రెడ్డి, కొరపాక అంజి, మేడల మల్లికార్జున గౌడ్,మారయ్య, రమణారెడ్డి, అశ్వద్ధామ రెడ్డి భూపాల్ రెడ్డి ఎర్రం శ్రీనివాస్ రెడ్డి దాసరి కర్ణ, విఠల్ యాదవ్ ప్రీతి రెడ్డి, మంగోల్ శివ కుమార్ విజయ్ కుమార్ గౌడ్ కట్ట బుచ్చన్న గౌడ్ శ్రీనివాస్, టేకి రాజశేఖర్ బాలరాజ్ అశోక్, యాదగిరి సంజన్న రమేష్ ,కెప్టెన్ భాగ్య చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

నాచారం పోలీస్ స్టేషన్ తనిఖీ

కమిషనర్ తరుణ్ జోషి

నాచారం, మార్చ్ 16 (నిఘా న్యూస్): రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు, సిబ్బంది పనితీరు సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ తరుణ్ జోషి మల్కాజిగిరి జోన్ పరిధిలోని నాచారం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సిఐ సందీశ్వర్ రెడ్డిని పోలీస్ స్టేషన్ సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీ ల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ పద్మజారెడ్డి, మల్కాజిగిరి ఏసిపితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

మహిళలు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

డి బిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్

హన్మకొండ, మార్చి 16 (నిఘా న్యూస్): మహిళలు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోని మహానీయుల ఉద్యమ స్ఫూర్తితో మహిళలందరూ ఉద్యమించి తమ హక్కులను సాధించుకోవాలని, దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ పిలుపునిచ్చారు. శనివారం హసన్పర్తి మండలంలోని సీతంపేట గ్రామంలో డిబిఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా మాతా సావిత్రిబాయి పూలే, రమాబాయి చిత్ర పటాలకు ఉపాధి హామీ కూలీలైన హక్కు దారులతో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం అడుగడుగునా ఉల్లంఘిస్తూ కూలీల హక్కులను కాల రాస్తుందన్నారు. కొత్త కొత్త జీవోలని తీసుకువస్తూ కూలీల గొంతు నోక్కుతుందన్నారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం, ఆధార్ యాప్ బ్యాంకు అకౌంట్ తదితర వాటిని తరపైకి తెస్తూ కూలీలను పనులకు దూరం చేయాలని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, తిరుపతి, సారయ్య, పెద్దెత్తున మహిళ ఉపాధి హామీ కూలీలైన హక్కుదారులు పాల్గొన్నారు.

నీటి సమస్యను తీర్చాలని కమిషనర్ కు విజ్ఞప్తి

మేడ్చల్, మార్చి 16 (నిఘా న్యూస్): మేడ్చల్ మున్సిపాలిటి మూడవ వార్డు బ్రాడ్ వే కాలనీలో ప్రజలకు త్రాగు నీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని మున్సిపల్ కమిషనర్ కి కాలని వాసులు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా బిజేపి నాయకులు జాకట ప్రేమ్ దాస్ మాట్లాడుతూ బ్రాడ్ వే కాలని ప్రజలు సుమారు 150 కుటుంబాల వరకు త్రాగు నీరు వసతి లేక ఇబ్బందులు పడుతున్నారని చాలా సార్లు అధికారులకు చెప్పిన వారు పట్టించుకోలేదని అన్నారు. కాలనీ ప్రజలకు వెంటనే త్రాగు నీటి సమస్య పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలని అధ్యక్షులు నరసింహ రెడ్డి బీజేపీ నాయకులు జాకెట ప్రేమ్ దాస్ హరిబాబు రెడ్డి, ఈశ్వర్, ప్రభు,ఎం. ఎస్ రాజు సాయి రామ్ గౌడ్ మధుషుధన్,సురేష్ ఉప్పెందర్ రెడ్డి,బి. రాజు, విక్రమ్ సీతారాములు గౌడ్ బి రాధ, గోపాల కృష్ణ రామ్ రెడ్డి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సమేతంగా చూసే

ఓమ్ భీమ్ బుష్ చిత్రం

మార్చి 22 న విడుదల

విశాఖపట్నం, మార్చి 16 (నిఘా న్యూస్): వీ సెల్యు లాయిడ్ బ్యానర్ పై విష్ణుప్రియదర్శి,రాహుల్ రామకృష్ణ హీరోలుగా ప్రధాన పాత్రల్లో నటించిన హర్ష కొనుగంటి దర్శకత్వంలో రూపొందిన ఓమ్ భీమ్ బుష్ చిత్రం బృందం శనివారం విశాఖలో సందడి చేసింది. ఈ చిత్రానికి వి సెళ్యులాయిడ్, సునీల్ బలుసు నిర్మించారు. చిత్ర ప్రమోషన్ లో భాగంగా విశాఖ నగరంలోని ఒక హోటల్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో విష్ణు మాట్లాడుతూ ఈ చిత్రం మార్చి 22 న విడుదల అవుతుంది అన్నారు. సామజ వరగమన సినిమా ఉత్తరాంధ్ర లో అత్యధిక కలెక్షన్లను వసూలు చేసింది అని పేర్కొన్నారు. ఆ చిత్రం తో పోలిస్తే ఈ సినిమా త్రిబుల్ ఎంటర్టైనర్ అవుతుంది అన్నారు. ఇది కుటుంబ సమేతంగా ఇంకా యూత్ చూసే చిత్రం అన్నారు. మోడర్న్ మాంత్రికులు అయిన ముగ్గురు స్నేహితుల కథ ఇది అని వివరించారు. ఈ సినిమాలో తొమ్మిది పాటలు వుంటాయి. సన్నీ సంగీతం బాగా వచ్చింది. ఈ సినిమాలో ఆరుగురు హీరోయిన్ లున్నారని తెలిపారు. లాజిక్ లేకుండా ఓన్లీ మ్యాజిక్ ట్యాగ్ లైన్ పేరిట వినోదం 200 శాతం గ్యారంటీ అన్నారు. దర్శకుడు శ్రీ హర్ష కొనుగంటి ఈ చిత్రాన్ని ఆద్యంతం ఆసక్తికరంగా తెర కేక్కించారు అన్నారు. నటుడు రామ కృష్ణ మాట్లాడుతూ తాను నటించిన హుషారు సినిమా కడుపు నొప్పి అయితే, ఇది తల నొప్పి సినిమా అని చమత్కరించారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

విశాఖపట్నం, మార్చి 16 (నిఘా న్యూస్): ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అభాగ్యులైన తమకు ఆర్థిక స్వాంతన జీవితాల్లో కొత్త వెలుగు వెలుగులు సంతరించుకున్నాయని సీఎం సహాయనిధి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు చొరవతో 9.45 లక్షల రూపాయల సహాయనిధి చెక్కులు మంజూరు కాగా వాటిని శనివారం తారువాలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి లబ్ధిదారులకు అందజేశారు. వీటిని సద్వినియోగపరచుకోవాలన్నారు.

ఇళ్ల పట్టాల పంపిణీ

విశాఖపట్నం, మార్చి 16 (నిఘా న్యూస్): విశాఖ ఉత్తర నియోజకవర్గం 26వ వార్డులో రికార్డు స్థాయిలో ఇళ్ళ పట్టాలు పంపిణీ చేశారు. నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు ఆదేశాల మేరకు సచివాలయ ఏపీ చేతుల మీదుగా 960 ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమం సచివాలయ కార్యదర్శి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ పీలా వెంకటలక్ష్మి కోరుకొండ శేషు నక్క శ్యామల అమ్మాజీ పెంటకోట హరికృష్ణ శ్రీను బొడ్డేటి కిరణ్,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు

కోరుకొండ ఆర్యవైశ్య సేవా సంఘం

కోరుకొండ, మార్చి 16 (నిఘా న్యూస్): అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు కోరు కొండ ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. కోరుకొండ బస్టాండ్ కోడలి వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి సంఘ సభ్యులు పొట్టి శ్రీరాములు మహాత్మా గాంధీ విగ్రహాలకు పూల మాలలతో అంజలి ఘటించారు. ఈ కార్యక్రమములో ప్రెసిడెంట్ బొండాడ చందు, వైస్ ప్రెసిడెంట్ ఓలేటి సూర్యనారాయణమూర్తి, మామిడి పాకల చలా0, గ్రంధి కాశి, స్వామి శ్రీను, కప్పల స్వామి, సత్యవరపు రాజా, బొండాడ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు

కూసుమంచి జీళ్ళ చెరువులో అభివృద్ధి పనులను ప్రారంభించిన పొంగులేటి

కుసుమంచి, మార్చి 16 (నిఘా న్యూస్): ప్రతీ గడపకు ఆరు గ్యారెంటీ పథకాలు చేరుతాయని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజక వర్గంలోని కూసుమంచి, జీళ్లచెర్వు గ్రామాల్లో జరిగిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి మాట్లాడుతూ వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. వేసవి కాలంలోనే శంకుస్థాపన చేసిన అన్ని రోడ్లు పూర్తి చేయాలని ఆదేశించారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇళ్ళు కట్టిచ్చారని గుర్తు చేశారు. గడిచిన ప్రభుత్వం మాటలతో కాలయాపన చేసిందని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అవుతుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అన్నింటినీ నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించారు. ఎన్నికల్లో లాభం పొందాలని కేంద్రంలో అధికారం లో ఉన్న ప్రభుత్వం, మొన్నటి వరకు అధికారం లో ఉన్న ప్రభుత్వం డ్రామాలడుతున్నాయని ఆరోపించారు. ఎన్ని కుయుక్తులు పన్నినా ప్రజల కోరికలు నెరవేర్చాడానికి ఇందిరమ్మ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో రాయల నాగేశ్వరరావు, మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, మద్ది శ్రీనివాస రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మట్టే గురవయ్య, హఫీజుద్దీన్ మదాసు ఉపేందర్, బారి వీరభద్రమ్, చెన్నా మోహన్, జూకురి గోపాల్ రావు, బజ్జూరి వెంకట్ రెడ్డి, పెంద్ర అంజయ్య, మంకెన వాసు, సూర్య నారాయణ రెడ్డి జొన్నలగడ్డ రవి యడవల్లి రామి రెడ్డి, అంజి రెడ్డి వెంకట రత్నం, సెట్రం, పోటు లెనిన్ జిల్లా నియోజక వర్గ, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కవిత అరెస్టును వ్యతిరేకిస్తూ మేడ్చల్ లో నిరసన

మేడ్చల్, మార్చి 16 (నిఘా న్యూస్): రాజకీయ కుట్రలో భాగంగానే ఎమ్మెల్సీ కవిత ను అరెస్టు చేశారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టు కు నిరసనగా శనివారం మేడ్చల్ పట్టణం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ రహదారిపై మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దయానంద్ యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు జాతీయ రహదారి పై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టు అప్రజాస్వామికమైన అనైతికమని తీవ్రంగా ఖండించారు. కేంద్రం లో పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతోందని మండిపడ్డారు. జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ డౌన్ డౌన్, బిజెపి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, వైస్ ప్రెసిడెంట్ రఘుపతి రెడ్డి, నాయకులు రాజ మల్లారెడ్డి, ముద్దుల శ్రీనివాస్ రెడ్డి, భాగ్యరెడ్డి, విష్ణు చారి, మేడ్చల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శేఖర్ గౌడ్, కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోకవరంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు

గోకవరం, మార్చి 16 (నిఘా న్యూస్): గోకవరం మండలంలోని వివిధ గ్రామాల్లో 38 లక్షల రూపాయల మండల పరిషత్ నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన చేసినట్లు ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు తెలిపారు. జగ్గంపేట వైకాపా ఇన్చార్జ్ మాజీ మంత్రి తోట నరసింహం ఆదేశాల మేరకు మండలంలోని గోకవరంలో ముస్లిం కాలనీలో ఆరు లక్షల వ్యయంతో రెండు సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా గోకవరంలోని బ్రహ్మల కాలనీలో పది లక్షల రూపాయలు వ్యయంతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన అలాగే గోకవరంలో 8 లక్షల రూపాయలు వ్యయంతో ఎస్సీ స్మశానవాటికు ఫినిషింగ్, గేట్లు పనులకు శంకుస్థాపన. అదేవిధంగా రంప ఎర్రంపాలెం పెంటపల్లి గ్రామంలో ఆరు లక్షల రూపాయలు వేయంతో మూడు హ్యాండ్ బోర్లు, డ్రైనేజ్ పనులకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. గుమ్మల దొడ్డి గ్రామంలో ఆరు లక్షల రూపాయలు వ్యయముతో స్మశాన వాటికి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, సొసైటీ చైర్ పర్సన్ దాసరి చినబాబు, వైకాపా మండల కన్వీనర్ పాటి రాంబాబు, రాష్ట్ర క్రిస్టియన్ కార్పొరేషన్ డైరెక్టర్ వరసాల కుమారి, వరసాల ప్రసాదు, సర్పంచ్ కొమరం శ్రావణి, సర్పంచ్ బాదంపూడి హర్షిత, కర్రి సురారెడ్డి నరాల శెట్టి నరసయ్య, సుంకర రమణ ఆలీషా ప్రసాద్, మాజీ ఎంపీటీసీ బుజ్జి, వైకాపా టౌన్ కన్వీనర్ వెంకటేశ్వర్లు మందపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన సదస్సు

కోరుకొండ, మార్చి 16 (నిఘా న్యూస్): భారత పౌరులుగా ప్రతి ఒక్కరు ఓటు హక్కు పై అవగాహన కలిగి ఉండాలని తద్వారా ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని ప్రతి చోట అవగాహన సదస్సు ద్వారా తెలియజేస్తున్నారు భారత ప్రభుత్వ యువజన క్రీడ మంత్రిత్వ శాఖ నెహ్రూ యువకేంద్ర ఆధ్వర్యంలో అనపర్తి శ్రీ సాయి మాధవి డిగ్రీ కళాశాలలో ఓటుహక్కు పై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా అనపర్తి తహసిల్దార్ సునీల్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కును అందరూ ఉపయోగించుకోవాలి. ప్రతిదీ ప్రాక్టికల్ గా ఉండాలి, విద్యార్థులు ఓటు పట్ల అవగాహన కలిగి ఉండాలని బాధ్యతహితంగా ఉండి తమ ఓటు విలువలను తెలుసుకుని ప్రతి ఒక్కరు ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని, దేశానికే ప్రధాన అంశమని అటువంటి ఓటు యొక్క హక్కులను బాధ్యతాహితంగా వ్యవహరించి ప్రతి ఒక్కరు తమ ఓటును వినిగించుకోవాలని సూచించారు. అదే విధంగా వి ఆర్ ఓ రాజా మాట్లాడుతూ ఈ వి ఎం మిషను ద్వారా ఓటు ఏ విధంగా వెయ్యాలి అనేది విద్యార్థులకు చూపించి వారికి అవగాహన కల్పించారు, సబ్ ఇన్పెక్టర్ ఆఫ్ పోలీస్ హనుమంతు రావు మాట్లాడుతూ యువత ప్రతి ఒక్కరూ ఓటు హక్కుని వినియోగించాలి. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డి డి మహాలక్ష్మి, ఎం ఆర్ ఓ ఆఫీస్ యాజమాన్యం, కళాశాల ప్రిన్సిపల్ నవీన్, బ్లడ్ ఆర్గనైజర్స్ రాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

2024 ఎన్నికల సర్వం సిద్ధం

జిల్లా ప్రధాన ఎన్నికల అధికారి ఏ.మల్లికార్జున

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

విశాఖపట్నం, మార్చ్ 16 (నిఘా న్యూస్): 2024 సార్వత్రిక ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిందని విశాఖపట్నం జిల్లా ప్రధాన ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఏ మల్లికార్జున తెలిపారు శనివారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 18వ తేదీన నోటిఫికేషన్ ప్రచురిస్తామని ,మే 13న పోలింగ్ ఉంటుందని, జూన్ 4వ తేదీన కౌంటింగ్ ఉంటుందని తెలిపారు. విశాఖపట్నం జిల్లా పరిధిలోని ఏడు అసెంబ్లీ ఒక పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు. 1991 పోలింగ్ కేంద్రాల్లో 19.71 లక్షల ఓటర్లు ఈ రోజు వరకు నమోదు చేసుకోవడం జరిగిందని ఏప్రిల్ 20వ తేదీ వరకు నూతన అప్లికేషన్ స్వీకరించి వారికి ఓటు హక్కు కల్పిస్తామని వారు తెలిపారు. ఎన్నికల నియమావళిలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు , ప్రాంగణంలో రాజకీయ నాయకుల ఫోటోలు వారి ప్రచారానికి సంబంధించిన గుర్తులను 24 గంటల్లోగా తొలగించడం జరుగుతుందని అదేవిధంగా పబ్లిక్ ప్రదేశాల్లో స్కూల్స్, బస్టాండ్ ఇతర ప్రాంతాలలో 48 గంటల్లో తొలగించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వెబ్సైట్లోనూ కార్యాలయాలలోను మంత్రుల ఫోటోలను వెంటనే తొలగిస్తామని తెలిపారు. అధికారులు ఎవరూ రాజకీయ నాయకులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో సమావేశాలు నిర్వహించరాదని ఎలక్షన్ క్యాంపెన్లలో పాల్గొనటం నిషేధమని ఆయన తెలిపారు. రేపటినుండి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కాల్ సెంటర్ ను మీడియా సెల్ సోషల్ మీడియా సెల్ లను ఏర్పాటు చేయనున్నామని దీని ద్వారా ప్రజల సందేహాలను, ఫిర్యాదులను, సూచనలను తీసుకోవడం జరుగుతుందని అదే విధంగా జిల్లా వ్యాప్తంగా 94 ఎన్ఫోర్స్మెంట్ టీం లను ఏర్పాటు చేసామని రూరల్ ప్రాంతంలో ఎంపీడీవోలు వీటిని పర్యవేక్షిస్తారని అర్బన్ ప్రాంతాల్లో గెజిటెడ్ స్థాయి అధికారులను దీనికోసం నియమించడం జరుగుతుందని ఆయన ప్రకటించారు. పబ్లిక్ మీటింగ్లకు ప్రచార సభలకు సింగిల్ విండో ద్వారా అనుమతులు ఇస్తామని దానిని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్నామని ఆయన తెలిపారు. అనంతరం నగర పోలీస్ కమిషనర్ ఏ రవిశంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం చే ఆమోదించబడిన సువిధ యాప్ ద్వారా ఎన్నికలకు సంబంధించిన అనుమతులు ఇవ్వడం జరుగుతుందని ఎన్నికల సంబంధించి అన్ని అంశాలు ప్రధాని ఎన్నికల జిల్లా ప్రధాని ఎన్నికల అధికారి ఆయన జిల్లా కలెక్టర్ ఆధీనంలో ఉంటాయని ఆయన తెలిపారు ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఐదు చెక్ పోస్ట్ లను నిర్వహిస్తున్నామని అంతేకాకుండా కేంద్ర బలగాలతో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున సాధారణ ప్రజలు 50 వేలకు మించి నగదును తమ వెంట తీసుకు రాకూడదని అంతకుమించి నగదు తీసుకో వెళ్లాల్సిన పరిస్థితిలో తగిన ఆధారాలతో తీసుకురావాలని ఆయన తెలిపారు. సోషల్ మీడియాలోనూ, వాట్సాప్ గ్రూపులను మానిటరింగ్ చేస్తున్నామని కుల,మతాలకు సంబంధించి లేదా సున్నిత మైన సమస్యలకు సంబంధించి రెచ్చగొట్టే లేదా అసంబద్ధమైన పోస్టులు పెట్టరాదని అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అదే విధంగా వాలంటీర్లు ప్రభుత్వ అధికారులు ఎన్నికల ప్రచారంలో గాని లేదా అభ్యర్థులకు కానీ ఎటువంటి సహాయ సహకారాలు అందించరాదని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. సచివాలయ ఉద్యోగులను మాత్రం బిఎల్వోలుగాను లేదా తక్కువ ప్రాధాన్యత ఉన్న విధుల్లో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వినియోగించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ పాల్గొన్నారు.

ములుగును ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుతా: సీతక్క

ములుగు, మార్చి 16 (నిఘా న్యూస్): ములుగు నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలో ముందు వరుసలో ఉండేలా కృషి చేస్తానని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఉన్నారు.శనివారం రోజున ములుగు జిల్లాలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ పంచాయితీ రాజ్ శాఖ నుండి 182 కోట్ల రూపాయల తో అభివృద్ధి పనులు ప్రారంభించామని పనులు పూర్తి కావస్తున్నాయని తెలిపారు. 150 కోట్లతో గ్రామాలలో నీటి వనరులు పెంచడం కోసం ప్రత్యేక ప్రణాళికలతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని చాలా గ్రామాలలో అంతర్గత రోడ్ లు లేకపోవడం తో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారి ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని ములుగు నియోజక వర్గం లో సుమారు 15 కోట్ల రూపాయల తో సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్ లు,గుడి బడుల నిర్మాణాలు చేయడం జరుగుతుందని మంత్రి సీతక్క అన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ

ఏటూరు నాగారం, మార్చి 16 (నిఘా న్యూస్): ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో గల గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థుల (ఆర్వో ఎస్ ఏ) ఆధ్వర్యంలో 10వ, తరగతి చదువుతున్న 70 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, 2 పెన్నులు, పెన్సిల్, రబ్బర్, మొదలగు వస్తువులను పంపిణి చేసినట్లు చాప బాబు దొర తెలియజేసారు. శనివారం ఆకులవారి ఘనపురం గురుకుల పాఠశాలకు పూర్వ విద్యార్థులు సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి తమ తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టాలన్నారు. ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు వివిధ ఉద్యోగాలలో స్థిరపడ్డారన్నారు. మీరు కూడా ఉన్నత చదివి తల్లిదండ్రులకు బాసటగా నిలువాలని 10/10 మార్కులు సాధించిన ప్రతి విద్యార్థులకు రోసా కమిటీ ద్వారా 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజారామ్, ఉపాధ్యక్షులు కొమురం ప్రభాకర్, కార్యదర్శి ఫుల్సం పురుషోత్తం, భవాని శంకర్, రవీందర్, ఉస్సిలాల్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

తాడ్వాయి, మార్చి 16 (నిఘా న్యూస్): ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని రైతు వేదికలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ లకు సంబంధించిన 50 చెక్కులను బాధితులకు పంపిణి చేశారు మంత్రి సీతక్క. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, జిల్లా, మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నాగారంలో రోడ్డు పనులకు శంకు స్థాపన

నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి

నాగారం, మార్చి 16 (నిఘా న్యూస్): నాగారం మున్సిపాలిటీ పరిధి 5వ వార్డులోని బౌద్ధ నగర్ లో మున్సిపల్ జనరల్ ఫండ్స్ నుండి ఐదు లక్షలతో పార్క్ ప్రహరీ గోడ నిర్మాణానికి పూజలు నిర్వహించి ప్రారంభించారు. వార్డ్ నెం 18వ వార్డు ఓల్డ్ విలేజిలో రూ 3 లక్షలతో సి సి రోడ్డు నిర్మాణం,19వ వార్డులోనీ అరవింద్ నగర్ కాలనీలో రూ.13.30 లక్షలతో సి సి రోడ్డు నిర్మాణానికి, ఓల్డ్ విలేజ్ మూడు లక్షలతో చేపట్టే భూగర్భ డ్రైనేజ్ నిర్మాణ పనులకు నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ బండారి మల్లేశ్ యాదవ్,కౌన్సిలర్ లు అన్నం రాజు లావణ్య శ్రీనివాస్,సుర్వి శ్రీనివాస్ గౌడ్,పంగ హరి బాబు, స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆటిజంపై అవగాహనకు ఆటిజం ఆరా

హైదరాబాద్, మార్చి 16 (నిఘా న్యూస్): ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్(ఏఎస్డీ) ఉన్న వ్యక్తుల కోసం సేవలందించడానికి విశేషంగా కృషి చేస్తున్న ప్రముఖ స్వచ్ఛంద సంస్థ మర్హామ్-రెసొనేటింగ్ రెసిలెన్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోనే మొదటి సారిగా ప్రత్యేక కార్యక్రమం 'ఆటిజం ఆరా'ను ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ నబత్ లఖానీ మార్గ దర్శకత్వంలో నిర్వహించింది. సామాజికంగా అందరినీ కలుపుకు పోవడానికి విజ్ఞానం, సాంస్కృతిక ప్రదర్శనలతో రూపొందించబడిన ప్రత్యేక కార్యక్రమం 'ఆటిజం ఆరా'. శనివారం నగరంలోని బ్రహ్మ కుమారీస్ గ్లోబల్ పీస్ ఆడిటోరియం వేదికగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 2-రోజుల జాతీయ సమావేశం 'ఆటిజం ఒడిస్సీ'లో భాగంగా ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, లక్ష్మి మంచు, సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్, కామిని సరాఫ్, మంజు కళానిధి, అర్చన సురేష్, కోకర్మ వ్యవస్థాపకుడు తరుణ్ హాజరయ్యారు.

కవిత అరెస్టును ఖండిస్తూ పిఎంసిలో నిరసన

మేడిపల్లి, మార్చి 16 (నిఘా న్యూస్): బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడి అధికారులు చేసిన అరెస్ట్ ఖండిస్తూ, పార్టీ అధిష్టానం పిలుపు మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్వర్యంలో ప్రధాని మోడీకి వ్యతిరేఖంగా నిరసనలు వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఎమ్మెల్సీ కవిత అనైతిక అరెస్ట్ ను ఖండిస్తు, కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని కేడి కలిసి కట్టుగా బీఆర్ఎస్ పై కుట్ర పన్నారని మేయర్ ఆరోపించారు. మోడీ వచ్చే ముందు ఈడి వస్తుందని ఎద్దేవా చేసారు. గత ఎన్నికల ముందు బీజేపీ కాంగ్రెస్ లు బీఆర్ఎస్ పై కుట్రలు పన్నారని, ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలు మళ్ళీ బీజేపీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పై కుట్రలో భాగంగానే కవితని అరెస్ట్ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు నాయకులు బీ.ఆర్.ఎస్ శ్రేణులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పదవ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ధర్మపురి, మార్చి 16 (నిఘా న్యూస్): నియోజకవర్గం ధర్మారం మండలంలోని పదవ తరగతి పరీక్షలు సోమవారం నుండి ప్రారంభం కానున్నాయి.మండలంలోని ఐదు పరీక్ష కేంద్రాలు నిర్వహించడం జరుగుతుందని ఎంఈఓ ఛాయాదేవి తెలిపారు. పరీక్ష కేంద్రాలను తహసిల్దార్ అంబటి రజిత,ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,ఎంపీవో రమేష్ పరిశీలించారు.అన్ని పరీక్ష కేంద్రాలలో విద్యార్థిని విద్యార్థులకు తరగతి గదులు, ఫర్నిచర్,త్రాగునీటి వసతి, విద్యార్థులకు మరుగుదొడ్ల సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు.ఆయాగ్రామపంచాయతీల పరిధిలోని కార్యదర్శి లు పాఠశాల సిబ్బంది అందుబాటులో ఉంటారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత

పెద్దపల్లి, మార్చి 16 (నిఘా న్యూస్): సీఎం సహాయనిది ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. పెద్దపల్లి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దపల్లి నియజకవర్గ వ్యాప్తంగా నమోదు చేసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 59 మంది లబ్ధిదారులకు 13,68,500 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని, చెక్కుల రూపంలో పంపిణి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో సిఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందని, ప్రజల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పేదల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నమోదు చేసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇంకా కొన్ని చెక్కులు రావాల్సి ఉందని అందరికి అందించేలా కృషి చేస్తానని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నారాయణపేట, మార్చ్ 16 (నిఘా న్యూస్): నారాయణపేట పట్టణంలో ఆదివారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు ఉప విద్యుత్ కేంద్రంలో 11. కె.వి.ఫీడర్ మరమ్మత్తు పనుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ మహమ్మద్ రఫీ తెలిపారు. సత్యసాయి ఫీల్డర్ కింద పర్మారెడ్డి కాలనీ, అశోక్ నగర్, బాబా కాలనీ, బి.సి.కాలనీ న్యూ గంజ్, సివిల్ -2 కింద కలెక్టర్ బంగ్లా, ఎస్పీ బంగ్లా, ఆర్.టి.సి. కాలనీ, సత్యసాయి కాలనీ, టిచర్స్ కాలనీ లు ఉంటాయి. సివిల్ -1 ఫీడర్ పరిధిలో బస్సు డిపో సావిజయ్ కాలనీ, సింగార్ బేస్ కాలనీ, సరాఫ్ బజార్, దర్గా ఏరియా, కుమ్మరి వాడి, దామరగిద్ద రోడ్ వస్తాయి, యాదగిరి రోడ్ ఫీడర్ కింద మ్యాదర్ వాడి, పళ్ల , ప్రభుత్వ ఆసుపత్రి, బహార్ పేట, శివాజీ నగర్, మహాకాళి విధి లు ఉన్నాయి. అలాగే చిన్న పిల్లల ఆసుపత్రి ఫీడర్ కింద పాత బస్టాండ్, మనోహర్ థియోటర్ తదితర ప్రాంతాలు వస్తాయి కావున విద్యుత్ వినియోగ దారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఏఈ కోరారు.

బాలాజీ బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

అన్నపురెడ్డిపల్లి, మార్చి 16 (నిఘా న్యూస్): అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని కాకతీయుల కాలంనాటి బాలాజీ ఆలయానికి వార్షిక బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని ఆశ్వారావుపేట నియోజక వర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు. శనివారం బాలాజీ బ్రహ్మోత్సవాలకు సంబందించిన వాల్ పోస్టర్లను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆవిస్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలాజీ బ్రహ్మోత్సవాలు ఈ నెల 23 న ప్రారంబమై 28న ముగుస్తాయని తెలిపారు. 27వ తేదిన స్వామివారి తిరు కళ్యాణమ హోత్సవంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు పరిశీలించాలని ఉత్సవకమికి, ఆలయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పర్సా వెంకటేశ్వరరావు, ఉత్సవ కమిటి చైర్మన్ వనమా గాంధీ సభ్యులు పాల్గొన్నారు.

గోకవరంలో పోలీసుల కవాతు

గోకవరం, మార్చి 16 (నిఘా న్యూస్): సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గోకవరం ఎస్సై కె నాగరాజు ఆధ్వర్యంలో సీఆర్పీఎఫ్ (సెంట్రల్ ఆర్మీడ్ పోలీస్ ఫోర్స్) బలగాలతో గోకవరంలోను, పరిసర గ్రామాలలో పోలీసు కవాతును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా, స్వచ్ఛందంగా తమ ఓటు హక్కు వినిగించుకోవచ్చని ప్రజా స్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించడానికి పోలీస్ వ్యవస్థ సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా, తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవ చ్చునని, ప్రజలకు పోలిస్ వ్యవస్థ అండగా ఉందనే భరోసా కల్పించడమే ఈ కావాతు యొక్క ముఖ్య ఉద్దేశమని ఎస్సై నాగరాజు తెలిపారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం

సీఎం-డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పుష్పాభిషేకం

మధిర, మార్చి 16 (నిఘా న్యూస్): ఆర్యవైశ్య కార్పొరేషన్ ను ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ ఏనాడు చెప్పకపోయినా, ఆర్యవైశ్యులపై ఆ పార్టీ చిత్తశుద్ధిని ప్రదర్శించిందని ఆర్యవైశ్య నాయకులు పేర్కొన్నారు. శనివారం ఆర్యవైశ్య సంఘం నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లోనే ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు.కార్పొరేషన్ ఏర్పాటు కోసం గత ప్రభుత్వంతో పదేళ్లుగా తాము పోరాడుతున్నామని చెప్పారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కు చిత్రపటాలకు నాయకులు పుష్పాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు రంగా హనుమంతరావు,మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దాచేపల్లి ముత్యాలు,పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా కిరణ్ కుమార్,రంగా వెంకటేశ్వర్లు,కోనా జనార్ధన్ రావు,కురువెళ్ల వెంకట పురుషోత్తమరావు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా,కౌన్సిలర్ కోనధని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సురక్షిత ప్రసవాలే లక్ష్యం.. ప్రొఫెసర్ డాక్టర్ అనంతలక్ష్మి

వికారాబాద్, మార్చి 16 (నిఘా న్యూస్): మహిళా గర్భం దాల్చిన 4వ నెలలోనే గర్భిణీ స్త్రీలు ప్రసూతి వైద్య నిపుణులను సంప్రదించే విధంగా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు కృషి చేయాలని ప్రొఫెసర్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ గైనకాలజిస్ట్ డాక్టర్ అనంతలక్ష్మి వెల్లడించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయంలో జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ సాయిబాబా ఆధ్వర్యంలో మాతా శిశు సంరక్షణను అనుసరించి ఆరోగ్య కార్యకర్తలతో ఆశా కార్యకర్తలతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ గైనకాలజిస్ట్ డాక్టర్ అనంతలక్ష్మి మాట్లాడుతూ గర్భవతులు 4వ నెలలో ప్రసూతి వైద్య నిపుణులను సంప్రదిస్తే వారి ఆరోగ్య స్థితిని పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. వారికి కష్టతర కాన్పు అవుతుందా సాధారణ కాన్పు అవుతుందా వారిలో రక్తహీనత ఉందా అని పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. తద్వారా బర్త్ ప్లాన్ చేయడానికి సౌకర్యంగా ఉంటుందని వివరించారు. కష్టతర కాన్పు లక్షణాలు కనిపిస్తే వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బోధన ప్రభుత్వ ఆసుపత్రి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామచంద్రయ్య ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి సుఖ ప్రసవం జరిగే విధంగా కృషి చేయడం జరుగుతుందని వెల్లడించారు. ప్రసూతి వైద్య నిపుణులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. రక్తహీనత ఉన్నట్లు నిర్ధారణ అయితే వారికి సైతం నాణ్యమైన వైద్య సేవలు అందించి, రక్తహీనత నుండి అధిగమించే విధంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని వెల్లడించారు. సాధారణ ప్రసవాలు అయ్యే గర్భిణీ స్త్రీలకు వారికి దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలోనే సుఖప్రసవాలు చేయించడం జరుగుతుందని అన్నారు. వికారాబాద్ డివిజన్ నూ పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. పైలట్ ప్రాజెక్టు పరిధిలో 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వస్తాయని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు జిల్లా కేంద్రంలోని బోధన ప్రభుత్వ ఆసుపత్రికి (జనరల్ ప్రభుత్వ ఆసుపత్రికి) ఉదయం సమయంలో తరలించాలని తెలిపారు.

తద్వారా అన్ని ఆరోగ్య పరీక్షలు చేయడం జరుగుతుందని సూచించారు. ఆశా కార్యకర్తలు గర్భిణీ స్త్రీల ఇంటింటికి సందర్శించి వారి ఆరోగ్య స్థితిగతులు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని పేర్కొన్నారు. వలస వెళ్లిన గర్భిణీ స్త్రీల ఆరోగ్య విషయంపై సైతం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు కష్టతర కాన్పులకు గురికాకుండా చూసుకోవాలని గుర్తు చేశారు.సమిష్టి కృషితోనే సురక్షిత ప్రసవాలు సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. తల్లి శిశువు ఆరోగ్యమే లక్ష్యంగా విధులు నిర్వహిద్దామని తెలియజేశారు. ప్రసూతి వైద్య నిపుణులు గర్భిణీ స్త్రీల వైద్యం నిమిత్తం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని సూచించారు. జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ సాయిబాబా మాట్లాడుతూ జిల్లా పరిధిలోని అన్ని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రుల డాక్టర్లతో త్వరలో సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వినీల రెడ్డి అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఆషిత, డాక్టర్ అలెఖ్య, డాక్టర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గుత్తి కోయ గూడాలకు సోలార్ లైట్స్ అందజేత

ములుగు, మార్చి 16 (నిఘా న్యూస్): జిల్లాలోని ఏటూరు నాగారం, తాడ్వాయి, మంగపేట, కన్నాయిగూడెం మండలాలలో నివాసాలు ఉంటున్న గుత్తి కోయ గుడాల గిరిజన ప్రజలకు శనివారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి, జిల్లా ఎస్పీ శబరీష్, మొదటి విడతలో భాగంగా 50 సోలార్ లైట్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ములుగు హెచ్డీఎఫ్సి బ్యాంక్ ముందుకు వచ్చి నియోజకవర్గంలో అనేక ప్రాంతాలలోని నివాసం ఉంటున్న గుత్తి కోయ గ్రామాలకు సహాయం అందించడం చాలా సంతోషంగా ఉందని మంచి పనుల చేసేవారికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హెచ్డిఎఫ్సి అధికారులు మరిన్ని స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో ముందుకు రావాలని కోరారు. అనంతరం హెచ్డిఎఫ్సి సర్కిల్ అధికారి విశాల్ భాటియా మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలో సీతక్క లాంటి గిరిజన నాయకురాలు ఉండటం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని,కరోనా సమయంలో సీతక్కతో కలిసి ప్రజల బాగోగులు చూడడం జరిగిందని, గుత్తి కోయ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం లేక పోవడంతో అంధకారంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి దృష్టిలో ఉంచుకొని సోలార్ లైట్స్ అందించడం జరిగిందని అదేవిధంగా మరొక దాఫాలో మిగతా వారికి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి చిత్రామిశ్రా, జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, ఏటూరు నాగారం అదనపు ఎస్పీ గీతే మహేష్ బాబా సాహెబ్, ములుగు హెచ్డిఎఫ్ బ్రాంచ్ మేనేజర్ సురేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఐన్ టియుసి జిల్లా అధ్యక్షునిగా రవీందర్ గౌడ్

సిద్దిపేట, మార్చి 16 (నిఘా న్యూస్): కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇండియన్ నేషనల్ ట్రెడ్ యూనియన్ ఫెడరేషన్ అధ్యక్షులు డా. మురహరి బుద్దారం హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండలం జప్తి నాచారం గ్రామానికి చెందిన వడ్లకొండ రవిందర్ గౌడ్ ను ఆపార్టీ ఐ ఎన్ టి యూ సి, జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు ఉత్తర్వులనుజారీచేసి నియమాంక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రవిందర్ గౌడ్ మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీలో ఎంతో కీలకంగా పని చేస్తున్న నన్ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పెద్దలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ గౌడ్, కొండా సురేఖ నన్ను గుర్తించి నాపై నమ్మకంతో ఐ ఎన్టియూసి జిల్లా అధ్యక్షుడి బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో ముందుండి నన్ను నడిపించిన సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్

అధ్యక్షులు కొండపాక విజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం బాధ్యతలను అప్పగించి నందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉంటూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతనానికి కృషి చేస్తానని తెలిపారు.

విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

ధర్మపురి, మర్చి 16 (నిఘా న్యూస్): నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అలయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం ఆధ్వర్యంలో దాదాపు 5 వేల విలువ గల పరీక్ష సామాగ్రినీ 50 మంది విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అలయన్స్ క్లబ్స్ ఆఫ్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ అండ్ సౌత్ మల్టిపుల్ జాయింట్ ట్రెజరర్, బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ సిరిపురం సత్యనారాయణ హాజరై పదవ తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఉన్నతమైన లక్ష్యాలను ఎలా సాధించాలో వివరిస్తూ మంచి ఫలితాలు సాధించి గురువులకు,తల్లిదండ్రులకు, పుట్టిన ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచిస్తూ,ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ పి.ఛాయాదేవి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ క్లబ్ సభ్యులను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జిల్లా 258 జోన్ చైర్మన్ తాళ్లపెల్లి సురేందర్ గౌడ్, అధ్యక్షులు కొత్త మోహన్,

ఉపాధ్యక్షులు తోడేటి మురళి గౌడ్, ప్రధాన కార్యదర్శి మామిడి శెట్టి శ్రీనివాస్, కోశాధికారి ఎలిగేటి మహేందర్, పిఆర్ఓ బైరి చంద్రమౌళి నడిమెట్ల సత్యనారాయణ, పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ కు విశేష స్పందన

రాజీ మార్గమే రాజ మార్గం: జడ్జి

ధర్మపురి, మార్చి 16 (నిఘా న్యూస్): నియోజకవర్గం ధర్మారం మండలం నందిమేడారం జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.లోక్ అదాలత్ కార్యక్రమాన్ని జూనియర్ సివిల్ జడ్జి నందిమేడారం ఎన్ వెంకట్ సచిన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కక్షి దారులను ఉద్దేశించే మాట్లాడుతూ మాట్లాడుతూ రాజీ మార్గమే రాజా మార్గమని వివరించారు.అంతేకాకుండా కేసులను, వివాదములను రాజీమార్గము ద్వారా పరిష్కరించుకుంటే కాలము, డబ్బులు వృధా కాకుండా ఉంటుందని పేర్కొన్నారు.జాతీయ లోక్ అదాలత్‌లో ఇరువురు పార్టీలు కేసులను సత్వరమే పరిష్కరించుకోవచ్చని తెలిపారు. దాదాపు 200 కేసులు పరిష్కారానికి ఉన్నవని పేర్కొన్నారు.ఈ సమావేశంలో పలువురు

సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.నందిమేడారం బార్ అసోసియేషన్ అధ్యక్షులు నారా అశోక్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఆకారి రాజేశం,లోక్ అదాలత్ మెంబర్స్ గడ్డం లింగారెడ్డి, నూనె సత్యనారాయణ, ఏంపెల్లి ప్రకాష్,భీమారపు సంపత్,ఎన్.రజిత,సందీప్ కుమార్, రమణ,కోర్టు సిబ్బంది, కక్షిదారులు, ధర్మారం పోలీస్ స్టేషన్ ఉమెన్ ఎస్సై2 అశ్విని పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్షల ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీడీవో

అన్నపురెడ్డిపల్లి, మార్చి 16 (నిఘా న్యూస్): నేటి నుంచి జరుగుతున్న పదో తరగతి పరీక్షలకు ఎర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖాధికారి తెలిపారు. మండలంలో రెండు పరీక్షా కేంద్రాలను ఎర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాలను మండలాదికారులు తహసీల్దార్ జగదీశ్వర ప్రసాదు, ఎంపీడీఓ మహాలక్ష్మి, ఎంఈఓ సత్యనారాయణ పర్యవేక్షించి ఎర్పాట్లను తనిఖీ చేశారు. పది పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని మండలాధికారులు ఆయా కేంద్రాల ప్రదానోపాధ్యులకు సూచించారు. విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లోని గదుల్లో లైట్లు, ఫ్యాన్లు మంచినీరు సరఫరా, విద్యార్థులకు ప్రాథమిక చికిత్సకు అవసరమైన ఎర్పాట్లు ఉండాలని మండలాధికారలు కేంద్రాల ఉపాధ్యాయులకు సూచించారు.

జొన్నాడ తెలుగుదేశంలోకి చేరికలు

కోనసీమ, మార్చి 16 (నిఘా న్యూస్): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం జొన్నాడ గ్రామంలో పలువురు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చు కున్నారు. వీరికి కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కోమలి మధు,కోమలి రాజు,జక్కల వెంకటేష్ జవ్వాది ప్రసాద్,బొర్రా రామకృష్ణ,సత్తి శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

ఆత్రేయపురంలో సత్యానందరావు పూజలు

కోనసీమ, మార్చి 16 (నిఘా న్యూస్): డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజక వర్గం ఆత్రేయ పురం గ్రామంలో వేంచేసి వున్న శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలకు శ్రీ పాతపాటి సోదరుల ఆహ్వానం మేరకు ఆ దేవదేవుని పవిత్ర కార్యక్రమంలో పాల్గొన్న బండారు సత్యానందరావు.

ప్రజాపాలన కోసం ఎదురు చూపులు

కోనసీమ, మార్చి 16 (నిఘా న్యూస్): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం తెలుగుదేశం,జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు. కొత్తపేట మండలం బిళ్లకుర్రు గ్రామంలో జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో సత్యానందరావు పాల్గొన్నారు. గ్రామంలోని యెలిశెట్టి వారిపాలెం, నెల్లివారిపేట ఏరియాలలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలంతా ఈ అరాచక పాలన విముక్తి కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు.ఈ ఎన్నికలలో టిడిపి,జనసేన,భాజపా ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని అన్నారు.వైసీపీ ఫ్యాన్ రెక్కలు ముక్కలై చెత్తకుప్పలోకి పోతుందని ఎద్దేవా చేశారు.సుమారు గత అయిదేళ్ల నుండి ప్రజలు పడుతున్న విముక్తి కలగనుందని అన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా ప్రజా పరిపాలన కోసం ఎదురు చూస్తున్నారని సత్యానందరావు అన్నారు.

రాచకొండ పోలీస్ కమిషనరేట్ సిపి డాక్టర్ తరుణ్ జోషి ఆకస్మితంగా నేరేడ్మెట్ పోలీస్ స్టేషను తనిఖీ చేసారు. అనంతరం రాచకొండ కమిషనరేట్ పరిధిలోని నేరేడుమెట్ పోలీస్ స్టేషన్లో సిబ్బంది పనితీరును ఆయన పరిశీలించారు. సిపి పోలీస్ స్టేషన్లో గల పలు రికార్డులను పరిశీలించి, కిందిస్థాయి సిబ్బంది పనితీరును, వారి సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు.

– నేరేడ్మెట్ మార్చ్ 16 (నిఘా న్యూస్):

వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

దోర్నకల్, మార్చి 16 (నిఘా న్యూస్): బంధాలు అనుబంధాలకు వివాహ బంధం జీవితంలో గుర్తింపు వధూవరులను ఆశీర్వదిస్తూ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు, శనివారం మండలంలోని ములకలపల్లి గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు రేపాకుల కేశవులు తనయుడు మహేష్, నవ్యను ఆశీర్వదించిన దోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ నంజ్యాల మధు డిఎస్ కృష్ణ యూత్ అధ్యక్షులు వంశి పాపడపల్లి మాజీ సర్పంచ్ దుంపటి నాగేష్, లక్ష్మణ్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

యాదవ సంఘం భవనానికి భూమి పూజ

గంభీరావుపేట, మార్చి 16 (నిఘా న్యూస్): గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామ యాదవ సంఘం భవనానికి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ నిధుల నుండి మూడు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. శనివారం యాదవ సంఘం నాయకులు, సంఘ భవనానికి భూమి పూజ నిర్వహించారు. యాదవ సంఘ భవనానికి నిధులు మంజూరు చేసిన ఎంపీ బండి సంజయ్ కుమార్ కు యాదవ సంఘం నేతలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి నాయకులు కొక్కు దేవేందర్ యాదవ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ నాయకులు పరశురాములు యాదవ్ సేకరి యాదవ్ ప్రశాంత్ రావు మల్లేష్ గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు కంటే లింగం సంఘ సభ్యులు దోమకొండ హనుమయ్య దేవయ్య సుధాకర్ రాజయ్య సత్తయ్య మధు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

కవిత అక్రమ అరెస్ట్ పై మల్కాజ్గిరిలో నిరసన

మల్కాజిగిరి, మార్చి 16 (నిఘా న్యూస్): ఎమ్మెల్సీ కవితా అక్రమ అరెస్టుకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు మల్కాజ్గిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, మీనా ఉపేందర్రెడ్డి మేకల సునీతరాము యాదవ్ మురుగేష్ మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జేఏసీ వెంకన్న బద్దం పరశురాం రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధార్థ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం

వైరా, మార్చి 16 (నిఘా న్యూస్): సమాజంలో విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని ఎస్సార్ విద్యాసంస్థల అధినేత సంక్రాంతి రవికుమార్ అన్నారు. శనివారం వైరాలో సిద్ధార్థ డిగ్రీ కళాశాల వార్షికోత్సవ సభకు విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో వైరా ప్రాంతంలో డిగ్రీ కళాశాలను నిర్వహిస్తున్నామని,నైతిక విలువలతో కూడిన ఉన్నత విద్యను అందిస్తున్నామని తెలిపారు. రాబోయే పోటీ పరీక్షల్లో బాగా ప్రిపేర్ అయ్యి ఉన్నత మార్కులు సాధించి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత,డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారావు, ఎన్ఎస్ఎస్పిఓ లింగారావు, మజీద్, వేణు, రాము, చైతన్య, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వైరా వ్యవసాయ శాఖ ఏడిఏగా కరుణశ్రీ

ఖమ్మం/వైరా, మార్చి 16 (నిఘా న్యూస్): వైరా వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో నూతన వ్యవసాయ సహాయ సంచాలకులుగా కరుణశ్రీ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైరా డివిజన్ పరిధిలో రైతులకు సలహాలు, సూచనలు అందిస్తామని తెలిపారు. రైతులకు అందుబాటులో ఉండి ప్రభుత్వ పరంగా వచ్చే రాయితీలను తెలియజేస్తామన్నారు. డివిజన్ పరిధిలోని రైతులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమెకు పలు మండలాల వ్యవసాయ శాఖ అధికారులు శుభాకాంక్షలు తెలిపి మర్యాదపూర్వకంగా సన్మానాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, సహాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

కోరుకొండ, మార్చి 16 (నిఘా న్యూస్): కొంచెం ఆలస్యమైనా సరే,2 వేల 500 వందల మందికి పైగా లబ్ధిదారులకు మంచి ఇళ్ల స్థలాలు నేడు అందించామని,మీ అందరి కల నెరవేరుతుందని రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. శనివారం నుండి రాజానగరం నియోజకవర్గ వ్యాప్తంగా సుడిగాలి పర్యటనలో భాగంగా శ్రీ కృష్ణపట్నం గ్రామంలో 263 మందికి హౌసింగ్ బోర్డ్ కాలనీలో 1147 మందికి వెలుగుబంధ గ్రామంలో 767 మందికి గాదరాడ గ్రామంలో 355 మందికి కూనవరం గ్రామంలో 199 మందికి ముని కూడలి గ్రామంలో 157 మందికి మొత్తం మీద 2,888 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే జక్కంపూడి రాజా చేతుల మీదగా ఇళ్ల పట్టాలు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ దివాన్ చెరువు, శ్రీరామ పురం, రఘునాథ పురం, రూపానగర్ లకు సంబంధించిన లబ్ది దారులకు దివాన్ చెరువులో 40 ఎకరాల్లో పట్టాలిస్తున్నామన్నారు.అలాగే లాలాచెరువు హౌసింగ్ బోర్డు, స్పిన్నింగ్ మిల్లు కాలనీకి సంబంధించి 1147 మంది లబ్దిదారులు ఇప్పటికే పట్టాలు తీసుకోబోతున్నారని, వారికోసం 27 ఎకరాలు

కేటాయించినట్లు ఆయన తెలిపారు. గ్రావెల్ రోడ్లు,ఎలక్ట్రికల్ లైన్స్ వేసి, బోర్లు వేయించి మరీ స్థలాలు ఇవ్వాలని భావించినప్పటికీ సమయం ఆలస్యం అవుతున్నందున ముందుగా పట్టాలు ఇస్తున్నామన్నారు.మళ్ళీ మీ అందరి ఆశీస్సులతో మన ప్రభుత్వం వస్తుందని, మళ్ళీ జగనన్న సీఎం అవుతారని, మీ అశీస్సులతో నేను ఎమ్మెల్యేగా ఎన్నికవుతానన్న నమ్మకం ఉందని అన్నారు. అప్పుడు మౌలిక సదుపాయాలన్నీ సమకూర్చి అందిస్తానని ఆయన చెప్పారు. ఈ గ్రామాల్లో గతంలో ఎవరూ స్థలాలు ఇచ్చిన పరిస్థితి లేదని,ఒకవేళ నాలుగైదు స్థలాలు ఇచ్చినా ముంపు బారిన పడ్డవో, కరెంట్ సదుపాయం వంటి లెనోవో ఇచ్చి ఉంటారని జక్కంపూడి రాజా అన్నారు. అయితే తాము అలా కాకుండా ప్రస్తుతం పట్టాలిస్తున్నా, భవిష్యత్తులో అన్ని వసతులు సమకూర్చి ఇస్తామని ఆయన భరోసా ఇచ్చారు.ఏమైనా అవసరం వస్తే ఈ పట్టాను తాకట్టు పెట్టి అప్పు తెచ్చుకునే వెసులు బాటు అలాగే అత్యవసర పరిస్థితుల్లో అమ్ముకోవాల్సి వచ్చినా సరే, అందుకు అనుగుణంగా చేసుకోడానికి సర్వ హక్కులు కల్పిస్తూ ఈ పట్టాలు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే మన నియోజకవర్గంలో 20వేల 172 మందికి ఇళ్ల స్థలాలు అందజేశామన్నారు.

పేద కుటుంబాలకు నిత్యావసరాలు

ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్

చింతూరు, మార్చి 16 (నిఘా న్యూస్): ముస్లింల పవిత్ర రంజాన్ నెల సందర్భంగా ప్రతి ఒక్కరు విధిగా రోజా ఉపవాసాలను చేయాల్సి ఉండగా పేదలు మధ్యతరగతి చెందిన ముస్లిం కుటుంబాలు శ్రామికులు ఉపవాసాలు నిర్వహించేందుకు నిత్యావసరాలు అవసరం అవుతున్న నేపథ్యంలో వారి ఉపవాసాలు కొనసాగించేందుకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి 10 కేజీలు బియ్యం, కేజీ పంచదార, మంచి నూనె లీటర్, కేజీ కందిపప్పు ,ఉప్పు, కారం తదితర నిత్యవసరాలను అందజేశారు. నెల్లిపాక లో 35 కుటుంబాలకు, గన్నవరం లో 15 కుటుంబాలకు, కూనవరం మండలం పోచవరం గ్రామం లో 28, మొత్తం 78 కుటుంబాలకు నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ రంజాన్ నెల ఉపవాస రోజా లను అల్లా తాళ అందరిపై విధిగా చేశారని పేదలు బడుగు బలహీన వర్గాలల్లో ఆకలి దప్పులు ఎలా ఉంటాయో ధనికులకు బోధపడేలా చేసేందుకు, దైవం అనుగ్రహం కలిగేలా మనిషిలో ప్రేమ, భక్తి భావం, పరోపకారం దాన గుణంతో పాటుగా మనసులో మాలిన్యాలను

తొలగించేందుకు రోజా ఉపవాసాలు ఎంతగానో తోడ్పడతాయని సూచించారు. ప్రతి ఒక్కరూ తమకున్న సంపదలో నుండి ఎంతో కొంత ఇతరులకు దానం చేయడం ద్వారా తాను సంపాదించిన సంపద స్వచ్ఛంగా కలుషితం లేకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఇంచార్జ్ సయ్యద్ సుబహాని, గ్రామ పెద్దలు ఇమామ్, సాబీర్ భాష, అబ్రార్ ఖాన్, సిబ్బంది అజీజ్, సమీర్, ఎస్.కె షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

అన్నపురెడ్డిపల్లి, మార్చ్ 16 (నిఘా న్యూస్): మండల కేంద్రంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు మండల ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరులైన పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని, మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడిచి అహింస ద్వారా

రాష్ట్ర అవతరణ చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సీనియర్ నాయకుడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, ఆర్యవైశ్య మండల అధ్యక్షులు దోసపాటి శంకర్రావు, కాంగ్రెస్ నాయకులు పర్సా వెంకటేశ్వరావు, మహిళా నాయకురాలు బోడ పద్మ, ఆర్యవైశ్య నాయకులు జంగాల శ్రీనివాసరావు, వనమా శ్రీనివాసరావు, దారా ప్రదీప్, చిట్లూరి నారాయణ గుప్తా, కంచర్ల శేషగిరిరావు, సునీల్, కృష్ణారావు, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, తేజమూర్తి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బుద్వేల్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కోరని శ్యామ్

నియామక పత్రాన్ని అందజేసిన కస్తూరి నరేందర్ ముదిరాజ్

రాజేంద్రనగర్, మార్చి 16 (నిఘా న్యూస్): కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలను ప్రతి గడపకు వెళ్లి చెప్పాలని మణికొండ మున్సిపల్ చైర్మన్ రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కస్తూరి నరేందర్ ముదిరాజ్ అన్నారు.శనివారం బుద్వేల్ గ్రామ కమిటీ సభ్యులను కస్తూరి నరేందర్ ముదిరాజ్ సమక్షంలో ఎన్నుకోవడం జరిగిందని రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కోరని బాల్రాజ్ తెలిపారు.గ్రామ అధ్యక్షులుగా కోరని శ్యామ్,ఉపాధ్యక్షులుగా ఏ.నవీన్ కుమార్,డి. కిరణ్ కుమార్ యాదవ్, ఈగ రమేష్, జనరల్ సెక్రెటరీగా వినోద్ కుమార్,సంయుక్త కార్యదర్శులుగా ధనరాజ్,ఆంజనేయులు, కోశాధికారిగా కోరని నరేందర్,యువజన విభాగం అధ్యక్షులుగా చందు, కార్యదర్శిగా సమీర్,కార్యనిర్వాహన కార్యదర్శిలుగా నాగరాజు,పెండ్యాల శ్రీధర్,సి.హెచ్. అమర్నాథ్,నరసింహ, సురేష్,రాజ్ కుమార్ సంపత్,భక్త వారి కుమార్,రాజు,రవీందర్, రాజేందర్ కుమార్, పాండు,మంద హరికుమార్,జి.సి. ప్రకాష్,బాల్రెడ్డి యాదగిరి,సమక్షంలో ఏకగ్రీవంగా ఈ

కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. వీరందరికీ రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ నియామక పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పనిచేస్తే పార్లమెంట్ సీటు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం పక్క అని ధీమా వ్యక్తం చేశారు.

దేశంలో లిక్కర్ దందా చేసిన ఏకైక మహిళ కవిత

- ఆడపడుచుల పరువు ప్రతిష్టలను దిగజార్చిన కల్వకుంట్ల కవిత
- మల్కాజ్ గిరి మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి చింతల నిర్మల రెడ్డి

చిలుకా నగర్, మార్చి 16 (నిఘా న్యూస్): కల్వకుంట్ల కవిత బతుకమ్మను ముట్టు కుంటే బతుకమ్మ అపవిత్రం అవుతుందని, తప్పు చేసినప్పుడు శిక్ష అనుభవించక తప్పదు, ఎమ్మెల్సీ కవిత బతుకమ్మ కాదని, లిక్కర్ దొరసాని అయిందని, తెలంగాణ ఆడపడుచుల పరువు ప్రతిష్టలను అంతర్జాతీయంగా దిగజార్చిందని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి చింతల నిర్మల రెడ్డి విమర్శించారు. లిక్కర్ రద్దు చేయాలని ఉద్యమం చేసిన తెలంగాణ ఆడపడుచులు ఈ నేలపై లక్షలలో ఉన్నారు.ఈ దేశంలో లిక్కర్ దందా చేసిన మహిళ కలవ కుంట్ల కవిత మాత్రమేనని పేర్కొన్నారు.కల్వకుంట్ల కవిత బతుకమ్మని ముట్టు కుంటే బతుకమ్మ అపవిత్రం అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్వకుంట్ల కుటుంబం మొత్తం అవినీతి కుటుంబం ఆర్థిక నేరస్తులు, చెప్పులు గతి లేని హరీష్ రావుకు పొల్టీ

పార్టీ వారు బందులు రాస్తా రోకో లు చేసినంత మాత్రాన కవిత పవిత్రురాలు అవుతుందా అని ప్రశ్నించారు. కోర్టులో నేరం రుజువైతే బి ఆర్ ఎస్ పార్టీ పరువు ప్రతిష్టలకు మచ్చ రాధా ప్రజలకు బి ఆర్ ఎస్ వారి నిజ స్వరూపాలు బయట పడతాయని పేర్కొన్నారు. అవ్వా లీక్కర్ దందా కంటే కవిత ఇంతకు ముందు చేసిన బ్యూటీ పార్లల్ దందా చేసుకుంటే ఇవ్వాళ నవ్వుల పాలు అయ్యేది కాదని వెల్లడించారు.

25 కోట్లతో.. రోడ్డు పనులకు శంకుస్థాపన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు, మార్చి 16 (నిఘా న్యూస్): తుంగతుర్తి నియోజకవర్గ శాలిగౌరారం మండలం గురజాల నుంచి అడ్డగూడూరు మండలం చౌళ్ళ రామారం వరకు 25 కోట్ల వ్యయంతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని అన్నారు.గత ప్రభుత్వంలో ఇక్కడి నుంచి అక్రమంగా ఇసుక లారీలను తరలించి రోడ్లన్నీ గుంతలమయంగా చేశారన్నారు.తుంగతుర్తి నియోజకవర్గంలో ఉన్న ప్రతి మండలం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానన్నారు.ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్,నిమ్మనగోని జోజి, వల్లభట్ల రవీందర్, ఇటికాల చిరంజీవి, నిరంజన్ రెడ్డి,గూడెపు పాండు, పాశం సత్యనారాయణ,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సుజాతకు ఉత్తమ మహిళా అవార్డు

బాలాపూర్, మార్చ్ 16 (నిఘా న్యూస్): మహేశ్వరం మండలం బాలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న బత్తిన సుజాతకు రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ ఉత్తమ మహిళా అవార్డును అందజేశారు. సుజాత అవార్డు అందుకున్న సందర్భంగా పలువురు ఆమెను అభినందించారు.

భట్టి పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు ఏడాది పూర్తి

భట్టి పాదయాత్రకు ఏడాది పూర్తి

కారేపల్లి, మార్చి 16 (నిఘా న్యూస్): డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పేరుతో నాటి కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత హోదాలో చేపట్టిన పాదయాత్రకు ఏడాది పూర్తయింది. గతేడాది మార్చి 16న ఆయన ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలోని పిప్పిరి గ్రామం నుంచి ఈ పాదయాత్రను చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ క్యాడర్ ను కదిలించి అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ఆయన చేపట్టిన యాత్ర 109 రోజులపాటు 1, 364 కిలోమీటర్లు సాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన చారిత్రాత్మక యాత్ర పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలపడం జరిగిందన్నారు. అదేవిధంగా పాదయాత్ర మొదటి రోజు నుండి ముగింపు సభలోని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేరిక వరకు జరిగిన విషయాలను గుర్తించుకుంటూ మండల పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, ఎస్సీ సెల్ మండల నాయకులు మేదరి టోనీ, సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, ఎస్టీ సెల్ నాయకులు గోపాల్ నాయక్, మైనారిటీ జిల్లా నాయకులు జానీ, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు భీముడు, సీనియర్ నాయకులు సురేందర్ మనియార్,సట్టు వీరభద్రం, చాంద్ పాషా, యువ నాయకుడు తురక అనిల్, అభిమానులు, యువకులు తదితరులు పాల్గొన్నారు..

శ్రీ జగదాంబ ఉత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం

జీలుగుమిల్లి, మార్చి 16 (నిఘా న్యూస్): ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల కేంద్రంలోని కొలువై వున్న శ్రీ జగదాంబ అమ్మవారి ఉత్సవాలు ప్రారంభించిన భక్తుల కోర్కెలు తీర్చే తల్లిగా వరాలిచ్చే అమ్మగా జీలుగుమిల్లిలో కొలువై ఉన్న జగదాంబ అమ్మవారి ఉత్సవాలను పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ప్రారంభించారు. ఐదు రోజుల పాటు ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దులో జరిగే ఈ ఉత్సవాల్లో భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కక్కిరాల రామారావు ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు తీసుకున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఉత్సవ సభ్యులకు పాల్గొన్నారు.

కాబోయే మున్సిపల్ చైర్మన్ సంగీతా రెడ్డి

- కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో వేదిక పైకి రావాలని మల్లారెడ్డి పిలుపు
- మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసానికి మల్లారెడ్డి దర్శకత్వం..?
- ఘట్ కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ పై అవిశ్వాస తీర్మానం నోటీసు
- జిల్లా రెవెన్యూ అధికారికి అందజేసిన కౌన్సిలర్లు

ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని యాదవ్

ఘట్ కేసర్, మార్చి 16 (నిఘా న్యూస్): కౌన్సిలర్‌లతో సమన్వయం లేకపోవటంతో పాటు తన ఇష్టాను సారం వ్యవహరిస్తు, పట్టణంలోని ప్రభుత్వ నర్సరీ స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తికి అప్పగిం చేందుకు కోటిన్నర డీల్ కుదుర్చుకున్నట్లు ఆరో పణలు ఎదుర్కొంటున్న ఘట్ కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని యాదవ్‌పై మెజారిటీ కౌన్సిలర్ లు అవిశ్వాస తీర్మాన నోటీసు పత్రాన్ని జిల్లా రెవెన్యూ అధికారికి శనివారం అందజేశారు. ఘట్ కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని యాదవ్ (బీఆర్ఎస్)పై అదే పార్టీకి చెందిన మెజారిటీ కౌన్సిలర్‌లతో పాటు అధికార పార్టీ కౌన్సిలర్లు అవి శ్వాస తీర్మాణంలో సంతకాలు చేశారు. మున్సి పాలిటీ లో ఒంటెద్దు పోకడలతో తన ఇష్టానుసారం వ్యవహరించటంతో పాటు ఇటీవల ప్రభుత్వ స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తికి కట్టబెట్టేందుకు మున్సిపల్ కౌన్సిలర్ లకు ఏలాంటి సమాచారం లేకుండా రూ. 1.5 కోట్ల డీల్ కుదుర్చుకున్న ఆడియో బయటకు రావటంతో కౌన్సిలర్లు తమను మోసం చేస్తున్నాడని ఆరోఫణలు చేశారు. బీఆర్ఎస్ కౌన్సిలర్ లతో పాటు అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ లు అవిశ్వాసానికి రెడీ అయ్యారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీలో మొత్తం 18 మంది సభ్యులకు గాను 12 మంది కౌన్సిలర్ లు సంతకాలతో కూడిన అవిశ్వాస తీర్మాణ నోటీసును జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియకు అందజేశారు. కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి త్వరలో అవిశ్వాసంపై ఓటింగ్ నిర్వహించనున్నట్లు డీఆర్వో తెలిపారు.

పదవి గండం తప్పించుకునేందుకు కాంగ్రెస్ చుట్టు ప్రదక్షణ

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని యాదవ్ పదవి గండం వస్తుందని ముందే తెలిసి భయంతో అధికార కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి వజ్రేష్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ ల చుట్టు గత నెల రోజులుగా తిరుగుతు పార్టీలో చేర్చుకోవాలని కోరుతున్నాడు. కాని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునేందుకు పార్టీ నాయకత్వం తిరస్కరించింది. దీంతో మెజారిటీ కౌన్సిలర్ ల మద్దతు కూడ గట్టుకునేందుకు చేసిన ప్రయత్నం కూడ విఫలం అయింది.

కౌన్సిలర్ బొక్క సంగీత రెడ్డి కే చైర్ పర్సన్ పదవి

అవిశ్వాస తీర్మాణాన్ని నెగ్గించుకుని మూడవ వార్డు కౌన్సిలర్ బొక్క సంగీత రెడ్డికే చైర్ పర్సన్ పదవిని కట్టబెట్టేందుకు కొంత మంది మినహా మెజారిటీ సభ్యులు మద్దతు ప్రకటిస్తున్నారు. ముందుగా ప్రస్తుత చైర్ పర్సన్ పావని యాదవ్ ను గద్దె దింపాలన్న లక్ష్యంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి.

అవిశ్వాసానికి ప్రోత్సహించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

ఘట్ కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని యాదవ్ ను గద్దె దించేందుకు ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి స్వయంగా కౌన్సిలర్ లను ప్రోత్సహించి నట్లు విశ్వనీయ సమాచారం. మున్సిపాలిటీ పరిధిలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అధికార పార్టీ కౌన్సిలర్ బొక్క సంగీత రెడ్డిని కాబోయే చైర్మన్ అమ్మ పైకి రావాలని పిలవటం, తెల్లారే అవిశ్వాస తీర్మానం నోటీసు యివ్వటం చర్చనీయాంశం అయింది.

ఎన్నికల కోడ్ ను ప్రతిష్టంగా అమలు చేయాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

ఖమ్మం,మార్చి 16(నిఘా న్యూస్): భారత ఎన్నికల సంఘం సాధారణ లోకసభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో వెంటనే ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందని, దీనిని పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం హైదరా బాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, డిజిపి రవి గుప్తా, ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి లోకసభ కు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికా రులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు.ఈ సమావేశానికి నూతన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, ట్రెయినీ ఐపీఎస్ మౌనిక లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ సాధారణ లోకసభ ఎన్నికల 2024 కు షెడ్యూల్ విడుదల చేసిందని, దేశ వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని అన్నారు. దేశంలో 7దశలలో పార్లమెంట్ సాధారణ ఎన్ని కలు జరుగుతాయని, మన తెలంగాణలో పోలింగ్ నాలగవ దశలో మే 13వ తారీఖు జరుగుతుందని, కౌంటింగ్ ప్రక్రియ జూన్ 4న ఉం టుందని అన్నారు. ఈ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, సిపిఓ శ్రీనివాస్, ఎన్నికల సూప రింటెండెంట్ రాంబాబు పాల్గొన్నారు.

దొడ్ల-కొండాయి గ్రామంలో... తొమ్మిది కోట్లతో బ్రిడ్జి నిర్మాణం

శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క

ఏటూరు, నాగారం మార్చి 16 (నిఘా న్యూస్): మండల కేంద్రంలోని శనివారం రోజున దొడ్ల-కొండాయి గ్రామాలలో 9 కోట్ల 50 లక్షల రూపాయల తో బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అంతేకాకుండా ఏటూరు నాగారం మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామంలోని మసీద్ కాంపౌండ్ వాల్ కు గాను 5 లక్షల రూపాయల నిధులతో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బ్రిడ్జి, కాంపౌండ్ వాల్ నిర్మాణపనులను కాంట్రాక్టర్, అధికారులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు. అనంతరం చిన్నబోయినపెల్లి గ్రామంలో దోపాటి సతీష్ సహాయార్థంతో ఏర్పాటు చేసిన గ్రంధాలయ ప్రారంభోత్సవానికి హాజరై ప్రారంభించి గ్రామంలో యువతకు ఆదర్శప్రయంగా నిలిచిన సతీష్‌ను శాలువాతో సన్మానించి అభినందించారు మంత్రి సీతక్క.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లాఅధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా కోఆర్డినేటర్ వెంకన్న మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ కక్షతో... పశువుల కొట్టం కూల్చివేత

35 సంవత్సరాల క్రితమే గ్రామ పంచాయతీ అనుమతులు

జీఓ 59 స్కీమ్ క్రింద నాలుగో వంతు రుసుము చెల్లింపు

బాలాపూర్, మార్చ్16 (నిఘా న్యూస్): రాజకీయ నాయకుల ప్రోద్భలం, కక్షపూరితమైన ఫిర్యాదులతోనే తాము ముప్పై ఐదు ఏళ్ల క్రితం గ్రామ పంచాయతీ అనుమతి తీసుకోను నిర్మించుకున్న పశు వుల కొట్టాలను తమకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా అధికా రులు కూల్చివేశారని, షెడ్డులో ఉన్న మూగ జీవాలకు గాయాల య్యాయని భాదితులు రామిడి తుఫాన్ రెడ్డి ఆరోపించారు. అల్మాస్ గూడ లో సర్వే నంబర్ 86/1 లో అక్రమంగా షెడ్లు నిర్మించారని ఎమ్మార్వో మాధవీ రెడ్డి పర్యవేక్షణలో సుమారు రెండు వందల పోలీసుల బందోబస్తుతో తెల్లవారు జామున మూడు జేసీబీల సహా యంతో కూల్చివేశారు. అంతకుముందే షెడ్డు యజమానులు రామిడి అంతిరెడ్డి, ముత్యం రెడ్డి, రామిడి తుఫాన్ రెడ్డి, శివ, మల్లారెడ్డి, భిక్షపతి రెడ్డి లను అరెస్టుచేసి కూల్చివేతలను చేపట్టారు. మధ్యాహ్నం భాదితులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 35 సంవత్సరాల క్రితమే గ్రామ పంచాయతీలో అనుమతి తీసుకొని కార్పొరేషన్ ఏర్పాటు అయ్యేంతవరకు పన్ను చెల్లించామని, అయితే 2015 లో అప్పటి ప్రభుత్వం జారీ చేసిన జీఓ 59 స్కీమ్ క్రింద నాలుగో వంతు రుసుము కూడా చెల్లించి దరఖాస్తు చేసుకొన్నామని తెలిపారు. తమకు చెందిన 11గుంటల వ్యవసాయ భూమిలో ఎటువంటి పరిహారం చెల్లించకుండా రోడ్డు వేశారని తెలి పారు. 1985లో సర్వే నంబర్ 105 లో 2 ఎకరాల పొలం రామిడి బాల్ రెడ్డి, నారాయణ్ రెడ్డి, బల్వంత్ రెడ్డి లు కొనుగోలు చేశారని తమకు చెందిన 11గుంటల వ్యవసాయ భూమిలో ఎటువంటి పరిహా రం చెల్లించకుండా రోడ్డు వేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు వస్తుందని ప్రజలు ఆశించారని, రైతులే ముప్పై ఐదు ఏళ్ల నుండి వ్యవసాయం, పాడి ఉపాధి చేసుకొంటున్న పశువుల పాకలను కూల్చివేస్తే వారికి బ్రతుకు దెరువు ఏముంటుందని ఏకరువు పెట్టారు.

పిండిప్రోలు సంత వేలాన్ని అడ్డుకున్న ప్రజలు

గుట్టు చప్పుడు కాకుండా వేలం వేసే ప్రయత్నం

పాలేరు, మార్చి 16 (నిఘా న్యూస్): ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో జరుగు అతిపెద్ద సంత ఏలం పాటను ఎలాంటి సమాచారం లేకుండా ఎంతో పేరు గాయించిన పిండిప్రోలు సంత వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి అతి తక్కువ ధరకు వేలం దక్కించు కునేందుకు ప్రయత్నం చేశారు. అప్రమత్తమైన గ్రామ ప్రజలతో పాటు విలేకరులు అడ్డుకోవడంతో వాయిదా వేశారు. ఈ చాటు పాటలో గుత్తి దారులతో పాటు మండల అధికారి ఎంపీడీవో శేషాద్రి, ఎంపీఓ రాజేశ్వరి, గ్రామ కార్యదర్శి బాలాజీ పాల్గొనడం విశేషం. అయితే పిండిప్రోలు గ్రామపంచాయతీ వారపు సంత మరొక డేట్ ప్రకటించి మండలంలోని అన్ని గ్రామాల తో పాటు పక్క మండలాలకు జిల్లాలకు పత్రికా ప్రకటన ద్వారా పాంప్లెట్ ల ద్వారా సమాచారం ఇచ్చి సంత వేలం నిర్వహిస్తే ఎక్కువ ధరకు వేలం దక్కుతుందని గ్రామ ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. అలా కాకుండా ఎవరికి సమాచారం వేయకుండా ఎందుకు నిర్వహిస్తు న్నారని గ్రామ ప్రజలు నిలదీశారు. గత సంవత్సరం 23 లక్షలు సంత వేలం పలకగా ఈ సంవత్సరం వచ్చిన సంత వ్యాపారులు అంత సిండికేట్ గా ఏర్పడి సంతను 14 లక్షలకు అతి తక్కువ ధరకు సంత వేలం దగ్గించుకొని గ్రామపంచాయతీకి నష్టం తెచ్చే విధంగా ప్రయత్నించబోయారు. దీంతో అప్రమత్తమైన గ్రామ ప్రజలు మండల అభివృద్ధి అధికారులను వెంటనే సొంత వేలాన్ని నిలుపుదల చేసి మరలా కొత్తగా సంత బహిరంగ వేలం వేయాల్సిందిగా గ్రామపంచాయతీ ప్రజలు కోరారు.

విశాఖ ఉక్కు కోసం ప్రశ్నించని బాబు జగన్

ప్రత్యేక హోదాను మరచిన టిడిపి వైసిపిని తరిమి కొట్టాలి : షర్మిల

విశాఖపట్నం, మార్చి 16 (నిఘా న్యూస్): సీఎం జగన్ అన్నా గంగవరం పోర్టును మోడీ నుండి అదానీ పాలు చేశారని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. శనివారం విశాఖలో జరిగిన 'సేవ్ విశాఖ-సేవ్ స్టీల్ ప్లాంట్' సభలో షర్మిల మాట్లాడుతూ కేవలం భూముల కోసం విశాఖ స్టీల్ ఫ్లాంట్‌ను కేంద్ర, రాష్ట్రా ప్రభుత్వాలు కలిసి నష్టాల్లోకి తీసుకెళ్లారని మండిపడ్డారు. స్టీల్ ఫ్లాంట్ కోసం టీడీపీ అధినేత చంద్రబాబు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. పాలకపక్షం, ప్రతిపక్షం బీజేపీకి తొత్తులుగా మారాయని అన్నారు. బాబు లానే స్టీల్ ఫ్లాంట్ కోసం జగన్ కూడా ఉద్యమించలేదని నిలదీశారు. చంద్రబాబు బీజేపీతో ఎందుకు పొత్తు పెట్టుకున్నారని ప్రశ్నించారు. టీడీపీ, వైసీపీ, బీజేపీ చేతుల్లో ఉన్నాయన్నారు.బీజేపీ అంటే బాబు జగన్ పవన్ అని చెప్పారు. జగన్ రెడ్డి దేనికి సిద్ధమని ప్రశ్నించారు. సిద్ధం సభ కోసం రూ. ఆరు వందల కోట్లు ఖర్చుపెట్టారని మండిపడ్డారు. జగన్‌కు పబ్లిసిటీ పిచ్చి పట్టుకుందన్నారు. బీజేపీతో అక్రమ పొత్తు పెట్టుకోవడానికి సిద్ధమా అని ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్ట్, విశాఖ రైల్వేజోన్, స్టీల్ ఫ్లాంట్ ప్రైవేటీకరణ చేయడానికి సిద్ధమా అన్నారు. మహిళలను, రైతులను, యువకులను మోసం చేయడానికి సిద్ధమా అని ప్రశ్నించారు. జగన్ననను ప్రజలు ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా జగన్ మాఫీయానే అని చెప్పారు. మద్యం పేరుతో దోపిడి చేస్తున్నారని మండిపడ్డారు. జగనన్న వాగ్దానాలు మద్యం షాపుల్లో నిలబెట్టుకున్నారని ఆరోపించారు. జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రత్యేకహోదా కోసం ఎప్పుడైనా ప్రశ్నించారా అన్నారు. మాజీ మంత్రి వివేకా కేసులో హంతకులను కాపాడటానికి జగన్ ఢిల్లీ వెళ్తున్నారన్నారు. ప్రత్యేకహోదా రావాలి అంటే ఏపీలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని చెప్పారు. విశాఖ స్టీల్ ఫ్లాంట్ ప్రభుత్వ రంగంలో ఉండాలంటే - కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. తన పుట్టినిల్లు ఏపీలో ప్రజలకు అన్యాయం జరుగుతుందనే తాను పోరాటం చేస్తున్నానని షర్మిల పేర్కొన్నారు.

ఘరానా మోసగాడికి రిమాండ్

అధిక వడ్డీ ఆశ చూపి రెండు కోట్ల 46 లక్షల వసూళ్లు

డీఎస్పీ వెంకట్ రెడ్డి

తూప్రాన్, మార్చ్ 16 (నిఘా న్యూస్): మెదక్ జిల్లా తూప్రాన్ మండలంతో పాటు వివిద గ్రామాలకు చెందిన వ్యక్తుల వద్ద నుండి చిట్టీల పేరుతో డబ్బులు వసూలు చేసి, కొందరి వ్యక్తుల ఇంటిపైన లోన్ లు తీయించి అట్టి డబ్బులను తాను ఎక్కువ వడ్డీ ఇస్తానని ఆశ చూపించి కుటుంబంతో పారిపోయిన యాదగిరి. డబ్బులను అప్పుగా తీసుకొని అట్టి డబ్బులకు అధిక వడ్డీ ఇస్తానని ప్రజలను ప్రలోబపెట్టి మోసం చేసిన తూప్రాన్ కి చెందిన బిజిలీపురం యాదగిరి తండ్రి సాయిలు గతంలో ప్రజల వద్ద నుండి చిట్టీలు, ఇంటి లోన్ లు, అప్పులు ద్వారా తీసుకున్న డబ్బులను అడుగుతున్నారని, అట్టి వారికి డబ్బులును ఇవ్వకుండా మోసం చేయాలనే ఉద్దేశంతో ఈనెల 4న తన భార్య పిల్లలతో ఇంట్లో నుండి పరారయ్యాడు. శనివారం తూప్రాన్ పోలీస్ లు బిజిలీపురం యాదగిరిని తూప్రాన్ లో పట్టుకొని విచారించగా తాను చేసిన మోసలన్నీటికి నేనే బాధ్యుడనని ఒప్పుకున్నాడు. బిజిలిపురం యాదగిరి ఇప్పటి వరకు ప్రజలకు సుమారు 2.46 కోట్లు మోసం చేసినట్టు ఒప్పుకున్నాడని యాదగిరిని అరెస్టుచేసి రిమాండ్ కి తరలిస్తామని డీఎస్పీ వెంకట్ రెడ్డి తెలిపారు. ఈవిచారణలో సిఐ. కృష్ణ ఎస్ఐ. శివానందం పాల్గొన్నారు.

బిజెపి పాలనలో... పెరిగిన నిరుద్యోగం పేదరికం

- మందిరం, తలంబ్రాల పేరుతో ప్రజలను వంచించే ప్రయత్నం
- కాంగ్రెస్ ఒంటెద్దు పోకడ దేశానికి నష్టం
- 100 రోజుల కాంగ్రెస్ పాలన సంతృప్తికరం
- మీడియా సమావేశంలో కూనంనేని

ఖమ్మం, మార్చి 16(నిఘా న్యూస్): పార్లమెంటుకు మే 13న జరగనున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి సిపిఐ పోటీలో ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఐదు నియోజక వర్గాల్లో ఏదో ఒక దాని నుంచి పోటీకి అవకాశం కల్పించాలని మిత్రపక్షమైన కాంగ్రెస్ దృష్టికి తీసుకు వచ్చామని ఆయన తెలిపారు. శనివారం ఖమ్మంలో జరిగిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ మిత్రపక్షాలను కలుపుకుని పోయి బిజెపిని ఓడించాల్సిన ప్రధాన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందన్నారు. లౌకికవాద పార్టీయైన కాంగ్రెస్ ఒంటెద్దు పోకడ పోతే దేశానికి ప్రమాదమని మరోసారి మతోన్మాద శక్తులు అధికారంలోకి వచ్చే ప్రమాదం ఉందని కూనంనేని తెలిపారు. పెద్దపల్లి, వరంగల్, నల్గొండ, భువనగిరి, ఖమ్మం నియోజక వర్గాల్లో ఒక స్థానం నుంచి సిపిఐకి పోటీ చేసే అవకాశం కల్పించాలని ఇప్పటికే కాంగ్రెస్ దృష్టికి తీసుకు పోయామని ఈనెల 21, 22 తేదీలలో జరిగే రాష్ట్ర సమావేశాల్లో పోటీపై తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. దేశంలో ప్రమాదకరమైన -పరిస్థితులు నెలకొన్నాయని బిజెపి మరోమారు పాపాలు చేసేందుకు సిద్ధమైందని కూనంనేని తెలిపారు.ఎన్నికల ముందు రామ మందిరం, తలంబ్రాలు అంటూ ప్రజలను వంచించే ప్రయత్నం చేసిందని ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజల మధ్య మతం పేరిట విభజన తీసుకు వచ్చి ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. ఉద్యోగాల కల్పన జరగకపోయినా, పేదరికం పెరిగి పోయిన పట్టించుకోని బిజెపి రాముని పేరుతో ఓట్లు పొందాలని చూస్తుందన్నారు. క్విట్ ప్రోకో పద్ధతిలో బిజెపికి పారిశ్రామిక వేత్తల నుండి కార్పోరేట్ సంస్థల నుండి కోట్ల రూపాయల నిధులు సమకూరాయన్నారు. అదిరించో, బెదిరించో ప్రాంతీయ పార్టీలను తమ వైపుకు తిప్పుకునే ప్రయత్నంలో సిబిఐ, ఈడి లాంటి సంస్థలను బిజెపి ప్రయోగిస్తుందన్నారు. కవిత అరెస్టు గురించి కూనంనేని మాట్లాడుతూ అరెస్టు చేసిన పద్ధతిని ఖండిస్తున్నామన్నారు. తెలంగాణలో బిజెపి, బిఆర్ఎస్ ఒకటి కాదని చెప్పేందుకే కవితను అరెస్టు చేశారని తద్వారా రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. సంవత్సర కాలంగా దొరకని ఆధారాలు నిన్ననే దొరికాయా అని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతానికి తెలంగాణలో పొత్తు ధర్మాన్ని పాటిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలోను మతోన్మాద బిజెపికి అవకాశం ఇవ్వరాదని తెలంగాణ ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ పక్షాన పిలుపు నిస్తున్నామన్నారు. బిఆర్ఎస్ లేని శూన్యతలో బిజెపికి అవకాశం ఇవ్వవద్దన్నారు. 100రోజుల పాలనపై మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ 100 రోజుల పాలన సంతృప్తికరంగా ఉందన్నారు. ముఖ్యంగా ప్రజలు స్వేచ్ఛను అనుభవిస్తున్నారన్నారు. మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, ఉభయ జిల్లాల కార్యదర్శులు పోటు ప్రసాద్, -ఎస్ కె సాబీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఐటీడీఏ పీఓ

చింతూరు, మార్చి 16(నిఘా న్యూస్): ఐటిడిఏ చింతూరు పరిధిలోని ఎలక్షన్ కు సంబంధించిన చింతూరు మండలంలోని పోలింగ్ స్టేషన్ లను కావూరి చైతన్య ప్రాజెక్ట్ అధికారి ఐటీడీఏ చింతూరు వారు సంద ర్శించారు. ముందుగా ఎంపియుపిఎస్ స్కూల్ ఎర్రంపేట సందర్శించి అక్కడ ఉన్న సదుపాయాలు, ఏర్పాటు చేయవలసిన సదుపాయాలు గురించి సదరు సెక్టరియల్ ఆఫీసర్లు, బిఎల్ఓ కి సూచనలు ఇవ్వటం జరిగింది. ముఖ్యంగా వికలాంగులకు ఓటు హక్కు వినియోగించు కోవడం కోసం పోలింగ్ కేంద్రాల వద్ద సదుపాయాలు కల్పించాలని సంబంధింత అధికారులకు ఆదేశాలు జారీ చేయటం జరిగినది. తదు పరి ఎంపీయుపిఎస్ చింతూరు చుటూరు ఏజీ కోడెరు మల్లేతోట ఆశ్రమ స్కూల్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ చింతూరు, ఆర్ఐ. చింతూరు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

గంభీరావుపేటలో వడగండ్ల వాన

రాత్రంతా చీకట్లోనే ప్రజలు

గంభీరావుపేట, మార్చి 16 (నిఘా న్యూస్): గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో శనివారం సాయంత్రం అర్ధగంట పాటు, రాత్రి సమయంలో ఈదురు గాలులతో పాటు ఉరుములు మెరుపులు వడగండ్లతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులతో వర్షం కురవడంతో చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ వైర్లపై పడడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. పలు గ్రామాలు రాత్రంతా అంధకారంలోనే ఉన్నాయి.ఈదురు గాలులకు కొన్నిచోట్ల ప్లెక్సీలు నేలకోరిగాయి. ఈదురు గాలులతో ముస్తఫా నగర్ గ్రామంలో ప్రధాన రహదారిపై విద్యుత్ వైర్లు తెగి రోడ్డుపై పడడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. అక్కడ ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణాపాయం జరగలేదు.ఈదురు గాలులతో వడగండ్ల వర్షం కురవడంతో కర్షకులు ఆందోళన చెందుతున్నారు. వరి పంట పొట్ట దశలో కొన్నిచోట్ల వరి కంకులు పాలు తాగే దశలో ఉండటంతో వడగండ్ల వానతో నష్టం వాటిల్లుతుందని ఆందోళన చెందుతున్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com